మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శుక్రవారం
25-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 231
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, శుక్రవారం, తిథి : నవమి తె.03.10 వరకు, నక్షత్రం: అనురాధ, ఉ:09.14 వరకు, వర్జ్యం: మ.02.41-04.15 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.34-09.24 వరకు, రాహుకాలం: ఉ.10.44-12.18 వరకు

చంద్రయాన్-3

పని మొదలుపెట్టిన ల్యాండర్ పేలోడ్‌లు..

పరిశోధనలకు దక్షిణ ధ్రువం బెస్ట్ ప్లేస్

ప్రజ్ఞాన్ తన పనిని ప్రారంభించింది: ఇస్రో ఛైర్మన్

మిషన్ తదుపరి కార్యకలాపాలపై ఇస్రో దృష్టి

రేపు బెంగళూరుకు మోదీ!

బెంగళూరు, ఆగస్టు 24 (మనం న్యూస్): చంద్రయాన్-3 ల్యాండర్ మాడ్యూల్ 'విక్రమ్'.. జాబిల్లి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ల్యాండర్ నుంచి ప్రగ్యాన్ రోవర్ సైతం బయటకు వచ్చింది. ఈ క్రమంలోనే మిషన్ తదుపరి కార్యకలాపాలపై ఇస్రో దృష్టి సారించింది. అన్ని కార్యకలాపాలు షెడ్యూల్ ప్రకారం సాగుతున్నట్లు గురువారం వెల్లడించింది. అన్ని వ్యవస్థలు సవ్యంగా సాగుతున్నట్లు ట్వీట్ చేసింది. దీంతోపాటు చంద్రుడిపై అడుగుపెట్టే క్షణాల ముందు ల్యాండర్ ఇమేజర్ కెమెరా ఒడిసిపట్టిన దృశ్యాలకు సంబంధించిన వీడియోను విడుదల చేసింది. ల్యాండర్ మాడ్యుల్‌లోని రాంభా, చంద్రాస్ సర్ఫేస్ థర్మో ఫిజికల్ ఎక్స్‌పరిమెంట్, ఇన్‌స్ట్రుమెంట్ ఫర్ లూనార్ సీస్మిక్ యాక్టివిటీ పేలోడ్లను గురువారం ఆన్ చేసినట్లు ఇస్రో తెలిపింది. ఇవి చంద్రుడిపై ..మిగతా 2లో

అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు

పథకాలు అందుకోలేకపోయిన వారికి లబ్ధి చేకూరుస్తున్నాం

ఇంటింటా ప్రతి ఒక్కరికీ మంచి చేస్తున్న ప్రభుత్వం మనది

కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా పథకాలు అందజేస్తున్నాం

వివిధ పథకాల కింద బటన్ నొక్కి నగదు బదిలీ చేసిన సీఎం జగన్

2 లక్షల 62 వేల మంది ఖాతాల్లో నగదును జమ చేస్తున్నాం

రూ.216.34 కోట్ల నిధులు జమ

కొత్తగా పెన్షన్, బియ్యం కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, ఇళ్ల స్థలాలు అందజేస్తున్నాం

పెన్షన్ల సంఖ్య మొత్తం 64 లక్షల 27 వేల మందికి చేరుకుంది

సీఎం జగన్ మోహన్ రెడ్డి

అధికారమంటే అజమాయిషీ కాదు.. ప్రజల పట్ల మమకారం చూపడం: సీఎం జగన్

అమరావతి, ఆగస్టు 24 (మనం న్యూస్): అధికారం అంటే అజమాయిషీ కాదని, ప్రజల పట్ల మమకారం చూడపం అని సీఎం జగన్ వివరించారు. కులం,మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా పథకాలు అందజేస్తున్నామన్నారు. ఏ కారణం చేతనైనా పథకాలు లబ్ది అందని వారికి కూడా అందజేస్తున్నామన్నారు. అందుకే అర్హులను గుర్తించి కొత్త పింఛన్లు, బియ్యం, ఆరోగ్య శ్రీ కార్డులు అందజేస్తున్నామని స్పష్టం చేశారు. ఇలా పింఛన్ల సంఖ్య మొత్తం 64లక్షల 27వేలకు చేరుకుందన్నారు. గత ప్రభుత్వంలో వెయ్యి రూపాయలుగా ఉన్న పింఛన్‌ను 2750 రూపాయలకి చేర్చిందన్నారు. జగనన్న చేదోడు ద్వారా 43 వేల 131మందికి సాయం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే సీఎం జగన్ లక్ష్యంగా చేసుకున్నారు. ఈక్రమంలోనే అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ది పొందని వారికి.. ఆయా పథకాలు అందించిన నెలలోపు గ్రామ, వార్డు ..మిగతా 2లో

తెలుగు సినిమా గర్వపడే క్షణమిది

'నేషనల్ అవార్డ్స్'పై ప్రముఖుల హర్షం

జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రకటనపై సినీ, రాజకీయ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ చలనచిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే జాతీయ చలన చిత్ర అవార్డులను (నేషనల్ అవార్డ్స్-2023) కేంద్ర ప్రభుత్వం గురువారం సాయంత్రం ప్రకటించింది. 2021 సంవత్సరానికిగాను 'పుష్ప: ది రైజ్'లో నటనకు జాతీయ ఉత్తమ నటుడి అవార్డును అల్లు అర్జున్ సొంతం చేసుకున్నారు. ఉత్తమ తెలుగు చిత్రంగా 'ఉప్పెన' నిలిచింది. 'ఆర్ఆర్ఆర్' పలు విభాగాల్లో అవార్డులు దక్కించుకుంది.

ఉత్తమ నటుడిగా నిలిచి జాతీయ చలన చిత్ర అవార్డు అందుకోనున్న అల్లు అర్జున్‌కు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అభినందనలు తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన 'ఆర్ఆర్ఆర్' చిత్రం వరుస అవార్డులు అందుకున్నందుకు సీఎం అభినందనలు తెలిపారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు 69వ జాతీయ అవార్డులు ఒక బొనాంజా అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 69వ జాతీయ చలనచిత్ర అవార్డులను పొందిన నటీనటులు, సాంకేతిక నిపుణులందరికీ నందమూరి బాలకృష్ణ పేరుపేరునా హృదయపూర్వక ..మిగతా 2లో

పాత బంగ్లాకు వెళ్లేది లేదు

అధికారులకు తెలిపిన రాహుల్

12 తుగ్లక్ లేన్‌లోని బంగ్లాను తిరిగి ఆయనకే కేటాయిస్తున్నట్లు ప్రకటించింది

విశేషాలు.. 2లో

సెప్టెంబర్‌లో జి20 సదస్సు

కేంద్ర కార్యాలయాలకు 3 రోజులు సెలవులు

మహారాష్ట్రలో జికా కలకలం

జికా సోకిన వ్యక్తిని గుర్తించిన వైద్యులు 2



హిమాచల్‌ను వదలని ప్రకృతి విపత్తు

కొండచరియలు పడి కుప్పకూలిన పలు భవనాలు 2

నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

వాతావరణ శాఖ హెచ్చరిక

నేపాల్‌లో లోయలో పడ్డ పర్యాటక బస్సు

ఆరుగు భారతీయ పర్యాటకుల మృత్యువాత 2

మంచిమాట

తాళంతో పాటే తాళం చెవి కూడా తయారవుతుంది.. అలాగే సమస్యతో పాటు పరిష్కారము కచ్చితంగా ఉంటుంది.. దానిని మనం కనుక్కోవడమే ఆలస్యం

శుభోదయం

ఊళ్లో లేకుంటే ఓట్లు తొలగిస్తారా?



తొలగించే ముందు తనిఖీలు ఎందుకు చేయలే

పులివెందులలో జగన్ ఓటు తొలగించారా?

జగన్ పులివెందులలో లేకపోయినా.. ఆయన ఓటు అక్కడెలా ఉంది?

ఓట్ల తొలగింపుపై మా పోరాటం ఫలించింది..

అధికారుల సస్పెన్షన్ ఆరంభం మాత్రమే

టిడిపి నేత పయ్యావుల కేశవ్

అనంతపురం, ఆగస్టు 24 (మనం న్యూస్): అధికార పార్టీ నాయకులు చెప్పినట్లుగా ఓట్లు తొలగించే అధికారులపై చర్యలు ఇద్దరి సస్పెన్షన్‌తో ముగిసిపోదని టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. అనంతపురంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఊర్లో లేరన్న కారణంతో ఓట్లు తొలగించడం సరికాదని.. సీఎం జగన్ గత 30 ఏళ్లుగా పులివెందులలో లేకపోయినా అక్కడ ఓటు ఎలా ఉందని ఆయన ప్రశ్నించారు. ఓటరుకు ఎన్నికల కమిషన్ చాలా ప్రాధాన్యత ఇస్తోందని.. ఎన్నికల సంఘం గతంలో ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ఒక వ్యక్తి ఐదు ఓట్లకు మాత్రమే అభ్యర్థన ఇవ్వగలరని అన్నారు. ఈఆర్‌వో స్థాయి అధికారి స్వయంగా తనిఖీ చేసి అభ్యర్థలను పరిగణనలోకి తీసుకోవాలా? వద్దా? నిర్ణయించాలన్నారు. ఓట్లను తొలగించే ముందు ముగ్గురు సభ్యుల కమిటీని వేసి.. ఎవరైతే ఫిర్యాదు చేశారో వారి ఎదుటే మరోసారి తనిఖీ నిర్వహించాలన్నారు. మూకుమ్మడిగా ఓటర్లను ..మిగతా 2లో

సైకో పాలనలో కంపెనీలు తరలిపోతున్నాయ్

అశోక్ లేలాండ్ పరిశ్రమను చంద్రబాబు తీసుకొస్తే.. జగన్ జేసీబీ దెబ్బకు అది కాస్త పోయింది

ఒక్క అశోక్ లేలాండ్ వస్తేనే 7వేల ఉద్యోగాలు వచ్చేవి

టీడీపీ సైకిల్లో ఒక చక్రం అభివృద్ధి, మరో చక్రం సంక్షేమం

అధికారంలోకి రాగానే స్థానికంగా ఉద్యోగాలు కల్పిస్తాం

మల్లవల్లి పారిశ్రామికవాడను అభివృద్ధి చేస్తాం

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

గన్నవరం, ఆగస్టు 24 (మనం న్యూస్): టీడీపీ హయాంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు చేశామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా గన్నవరం ..మిగతా 2లో

దొంగ ఓట్ల నమోదులో అప్రమత్తంగా ఉండాలి

ఓటు నమోదు పక్రియను పరిశీలించేందుకు ప్రతి ఇంటికి వెళ్లాలి

బీజేపీ శ్రేణులకు పురంధేశ్వరి సూచన

అమరావతి, ఆగస్టు 24 (మనం న్యూస్): దొంగ ఓట్లు నమోదుపై పోరాటం చేస్తామని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. గురువారం నాడు బీజేపీ నాయకులతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. ఓటర్ల జాబితా, ఓట్ల నమోదు, దొంగ ఓట్ల తొలగింపు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఓటు నమోదు పక్రియను పరిశీలించేందుకు ప్రతి ఇంటికి వెళ్లాలి.పోలింగ్ బూత్ స్థాయిలో పర్యవేక్షణ చేస్తేనే అనుకున్న లక్ష్యాలను సాధిస్తాం అన్నారు. ఆ దిశగా మండల స్థాయిలోనూ, అసెంబ్లీ కన్వీనర్లు ప్రధానంగా ఓటు నమోదు పక్రియలో కీలక పాత్ర వహించాలి. దొంగ ఓట్లు నమోదు పక్రియను అడ్డుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉంది. ఫారం ..6, ఫారం..7 విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి. నిజమైన ఓటరు ఓటు హక్కు కల్పించేందుకు బీజేపీ తరపున రెండు రోజులు పాటు క్యాంపైయిన్ చేయాలని పురంధరేశ్వరి పిలుపునిచ్చారు.

టీవీఎస్ బైక్ షోరూమ్‌లో మంటలు

కాలి బూడిదయిన 500 ద్విచక్ర వాహనాలు

విజయవాడ, ఆగస్టు 24 (మనం న్యూస్): విజయవాడలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. గురువారం ఉదయం 5 గంటలకు నగరంలోని స్టెల్లా కాలేజీ సమీపంలో ఉన్న టీవీఎస్ బైక్ షోరూమ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో షో రూమ్‌లో ఉన్న 500లకుపైగా ఎలక్ట్రిక్ పెట్రోల్ వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. క్రమంగా అవి షోరూంతోపాటు సర్వీసింగ్ షెడ్‌కు కూడా వ్యాపించడంతో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపుచేస్తున్నారు. అయితే అప్పటికే షో రూమ్ మొత్తం దగ్ధమయింది. షోరూమ్‌లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. కాగా, ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని అధికారులు తెలిపారు. షార్ట్ సర్క్యూటే ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసే నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు ..మిగతా 2లో

చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై వాదనలు

విశేషాలు.. 2లో

మదనపల్లి కోర్టుకు చంద్రబాబు తరపు 20 మంది హైకోర్టు న్యాయవాదులు

ప్రభుత్వం తరఫున అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొనుగోలు సుధాకర్ రెడ్డి హాజరు

సాయంత్రం వరకు కొనసాగిన వాదనలు

సోమవారానికి వాయిదా పడ్డ చంద్రబాబు కేసు విచారణ

వైసీపీ రాజకీయాలు బ్రిటిష్ పాలనను తలపిస్తున్నాయన్న హైకోర్టు న్యాయవాదులు

అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు

(మొదటిపేజీ తరువాయి)

సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. వెరిఫికేషన్ అనంతరం అర్హులైన వారికి ఆరు నెలల్లో లబ్ది పొందేలా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా అర్హులను జల్లెడ పడుతూ మరీ లబ్ది చేకూరుస్తున్నారు. డిసెంబర్ 2022 నుంచి జూలై 2023 వరకు వివిధ పథకాలకు అర్హులైన 2,62,169 మందికి రూ.216.34 కోట్లను సీఎం జగన్ బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఆ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగా అర్హత పొందిన మరో లక్షఆ 49 వేల 875 మందికి పెన్షన్లు, 4 327 మందికి ఆరోగ్య శ్రీ కార్డులు, 2 లక్షల 312 మందికి రేషన్ కార్డులు, 12 వేల 69 మందికి ఇళ్ల పట్టాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం అందించింది. అర్హులు మిస్ కాకూడదన్న తపనతో.. దేవుని దయతో మరో మంచి కార్యక్రమానికి ఇక్కడ నుంచి శ్రీకారం చుడుతున్నాం. ఇంటింటా, మనిషి, మనిషికీ మంచి చేస్తున్న ప్రభుత్వం, అలా మంచి జరగాలని తాపత్రయపడుతున్న ప్రభుత్వం మనది. ఎక్కడా లంచాలకు తావులేకుండా, వివక్షకు ఏమాత్రం చోటు ఇవ్వకుండా, కులం, మతం, ప్రాంతం చూడకుండా.. చివరికి ఏ రాజకీయ పార్టీ అన్న ప్రస్తావన చూడకుండా.. అర్హత ఉంటే కచ్చితంగా అందించాలన్నదే తమ నిర్ణయమని సీఎం జగన్ అన్నారు. ఏ పథకంలోనైనా అర్హత ఉండి, ఏ కారణంతో అయినా అందాల్సిన మంచి అందకపోయిన పరిస్థితులు ఉంటే.. అలాంటి వారికి న్యాయం చేస్తూ.. మంచి చేయడానికి మరోక్కసారి అవకాశం ఇస్తున్నాం. ఏ కారణం చేత అయినా ఆ రోజు మీకు అందకపోయి ఉంటే కంగారు పడకుండా మరలా మీరు దరఖాస్తు పెట్టుకొండి, పథకం వచ్చిన నెలరోజుల వరకూ మీకు అవకాశం ఇస్తున్నాం. మరలా వెరిఫికేషన్ చేయించి... మీకు ఆ పథకం వచ్చేట్టు మిమ్మల్ని చేయిపట్టుకుని నడిపించే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుంది అన్న మాట ప్రకారం ఇవాళ ఆ లెఫ్ట్ ఓవర్ బెనిఫీషియర్స్ కోసం ఈ కార్యక్రమం జరుగుతోంది. అధికారం అంటే ఆజమాయిషీ చేయడం కాదు. అధికారం అంటే ప్రజల పట్ల మమకారం చూపడం. అధికారం అంటే ప్రజలకు మంచి చేయడం కోసం నాలుగు అడుగులు ముందుకువేసే బాధ్యత అని మరొక్కసారి ఆ బాధ్యతను తల్చుకుంటూనని అన్నారు. గత ఆరునెలలుగా వివిధ కారణాల వల్ల వివిధ పథకాలకు సంబంధించి అందుకోలేని 2.62 లక్షల మంది అర్హులైన లబ్దిదారులకు మరలా రీ వెరిఫికేషన్ చేసి వారికి అవకాశం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలకు ఆరు నెలల మందు వరకు అంటే అక్టోబరు 2018 వరకు కేవలం 39 లక్షలు మాత్రమే ఉంటే... ఈ రోజు పెన్షన్ల సంఖ్య 64.27 లక్షలకు పెరిగింది. అప్పట్లో ఎన్నికలకు రెండు నెలల ముందు వరకు అంటే 4 సంవత్సరాల పది నెలల కాలం కేవలం రూ.1000 మాత్రమే ఇస్తున్న పరిస్థితి ఉంటే.. ఇవాళ రూ.2750 పెన్షన్ ఇస్తున్నాం. ఇప్పుడు కొత్తగా మంజూరు చేసిన 2,00,312 కార్డులతో కలుపుకుంటే.. మొత్తం బియ్యం కార్డుల సంఖ్య 1,48,12,934కు పెరిగింది. అదే విధంగా కొత్తగా మంజూరు చేస్తున్న 4,327 ఆరోగ్యశ్రీ కార్డులతో కలుపుకుంటే... ఆరోగ్యశ్రీ కార్డుల సంఖ్య కూడా 1,42,15,820 కు చేరింది. అలాగే మొత్తం ఇళ్ల పట్టాల సంఖ్య 30,84,935కు చేరుతుంది. జగనన్న చేదోడు కార్యక్రమం ద్వారా 43,170 మందికి మరలా బెనిఫిట్ ఇస్తున్నాం. 207 మందికి వైఎస్ఆర్ మత్స్యకార భరోసా అందిస్తున్నాం. వివిధ సాంకేతిక కారణాల వల్ల గతంలో సున్నావడ్డీ పంటరుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ అందని 1,08,000 మంది రైతులకు.. సాంకేతక అంశాలను సరిదిద్ది నేడు వారికి అందిస్తున్నాం. జగనన్న విద్యాదీవెనలో మరో 32,770 మంది తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. జగనన్న వసతి దీవెన ద్వారా 36,898 మంది తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వైయస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా 8,753 మందికి, 267 మందికి వైయస్సార్ నేతన్న నేస్తం కింద, జగనన్న అమ్మఒడి కింద 16,717 మందికి ... మొత్తంగా 2.62 లక్షల మందికి వివిధ కారణాల వల్ల ఆయా పథకాలు అందలేకపోయిన వారికి అందరికీ మరలా అవకాశం ఇచ్చి ఆ పథకాలను అందిస్తున్నాం అని సీఎం జగన్ వివరించారు. జగనన్న సురక్ష 94,62,184 మందికిసర్టిఫికేట్లు.. వీటితో పాటు ఈ మధ్య కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రతి ఇంటికీ వెళ్లి... జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వివిధ పథకాలకు అర్హులైన వారెవరూ మిగిలిపోకూడదన్న తపనతో జగనన్న సురక్ష చేపట్టాం. ఇందులో భాగంగా 94,62,184 మందికి రకరకాల సర్టిఫికేట్లు ఇవ్వడంతో పాటు.. ఇలా ప్రతి ఇంటికి వెళ్లినప్పుడు 12,405 మంది అర్హులై ఉండి వివిధ కారణాల వల్ల మిగిలిపోయిన వారికి కూడా లబ్ది చేకూర్చున్నాం. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా... కాల్ సెంటర్‌కు ఫోన్ చేసిన 1630 మంది కూడా అర్హులని తేలడంతో వారికి కూడా మంచి జరిగించే కార్యక్రమం చేస్తున్నాం. ఏ ఒక్కరూ అర్హత ఉండి మిస్ కాకూడన్న తపన, తాపత్రయంతో వీరందరికీ మంచి చేసే కార్యక్రమం జరుగుతుంది. దేవుడి దయతో వీళ్లందరికీ ఇంకా మంచి జరిగే పరిస్థితి రావాలని, దేవుడు మంచి చేసే అవకాశం ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నాను అని సీఎం తెలిపారు.

ఊళ్లో లేకుంటే ఓట్లు తొలగిస్తారా?

(మొదటిపేజీ తరువాయి)

తొలగించే అధికారం ఎవరికీ లేదని ఎన్నికల సంఘం స్పష్టంగా చెప్పిందని పయ్యావుల కేశవ్ గుర్తు చేశారు. గతంలోనే ఓటరు జాబితాలో అక్రమాలకు పాల్పడిన బీఎల్‌వోలు సస్పన్షన్‌కు గురికాగా.. ప్రస్తుతం ఇద్దరు జిల్లా స్థాయి అధికారులపై ఎన్నికల సంఘం వేటు వేసిందన్నారు. తన ఫిర్యాదుతో రాష్ట్రవ్యాప్తంగా జాబితాలో ఓట్లు తొలగించిన వైనంపై విచారణ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్లు కేశవ్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఓట్ల తొలగింపు అంశం వివాదాస్పదమవుతోంది. 2022 నుంచి తొలగించిన ప్రతి ఓటుపై రీవెరిఫికేషన్ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఈ అంశంపై టీడీపీ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్ స్పందించారు. ఓట్ల తొలగింపుపై తాము చేస్తున్న పోరాటం ఫలించిందన్నారు. ఫాల్స్ ఇన్ఫర్మేషన్ తో ఓట్ల డెలిషన్ చేయమంటే అరెస్ట్ చేయాలన్న నిబంధన ఉందని.. ఎవరైనా ఓట్ల తొలగించినా.. అక్రమంగా తొలగించేందుకు దరఖాస్తు చేసినా అరెస్ట్ తప్పదన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండలో అక్రమంగా ఓట్ల తొలగింపు వ్యవహారంలో ఇద్దరు అధికారుల సస్పెన్షన్ ప్రారంభం మాత్రమేనని స్పష్టం చేశారు. మున్ముందు మరింత మందిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుటుందని పయ్యావుల ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఓట్ల అక్రమ తొలగింపుపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని నిశిత పరిశీలన చేయాలని ఆదేశించిందని చెప్పారు. 2022 నుంచి తొలగించిన ప్రతి ఓటుపై రీవెరిఫికేషన్ చేయాలని ఎన్నికల కమిషన్ చెప్పిందని ఈ మేరకు బుధవారమే స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. ఇక బల్క్ గా ఓట్లు తొలగించే పక్రియ ఉండదని స్పష్టం చేశారు. అలా ఇస్తే ఏఈఆర్ఓ నేరుగా వాటిని పరిశీలించి, చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇతర అభ్యంతరాలు ఏమైనా బల్క్ గా ఉంటే.. కొన్ని నిబంధనలు ఇచ్చారని పేర్కొన్నారు. ఏఈఆర్ఓ, బీఎల్ఓ, డిప్యూటీ తహసీల్దార్ ముగ్గురి కమిటీతో ఎంక్వైరీ చేసిన తర్వాతనే బల్క్ గా ఓట్లను తొలగించే పక్రియ ఉంటుందని.. ఇప్పటి వరకూ తీసేసిన ఓట్ల విషయంలో తదుపరి విచారణ జరుగుతుందని, అందరూ బయటకు వస్తారని పయ్యావుల హెచ్చరించారు. ఇప్పటి వరకు సచివాలయ ఉద్యోగులతో ఓట్ల వెరిఫికేషన్ పక్రియ సాగిందన్నారు. అధికార పార్టీ చెప్పినట్టు ఇప్పటివరకు సాగింది ఇక అలా జరగదని స్పష్టం చేశారు. సస్పెన్షన్ కు గురవుతున్న అధికారులను ఎవరూ కాపాడలేరని తెలిపారు. ఎన్నికల సంఘం స్వతంత్ర సంస్థ.. ఈసీని ఎవరూ ప్రభావితం చేయలేరని పయ్యావలు కేశవ్ స్పష్టం చేశారు. జాబితా నుంచి ఓట్లు పోవడం కాదు.. ఉద్యోగుల జాబితా నుంచి తొలగింపులు ఉంటాయని హెచ్చరించారు. ఎవరి ఓటు ఎక్కడుండాలో డిసైడ్ చేయాల్సింది నాయకులు కాదని ఓటర్ మాత్రమేనని తేల్చి చెప్పారు. మీరు చెప్పిన లెక్క ప్రకారం చూస్తే పులివెందులలో జగన్ ఓటు ఉండటం నేరమని వైసీపీ నేతలను ఉద్దేశించి పేర్కొన్నారు. అధికారులు జాగ్రత్తగా పని చేయాలని లేకపోతే అది వారి మెడకు చుట్టుకుంటుందని హెచ్చరించారు. తొలగించిన ప్రతి ఓటుపై నిశిత పరిశీలన చేయాలని ఈసీ ఆదేశించడంతో రాజకీయంగానూ కలకలం రేపుతోంది.

సైకో పాలనలో కంపెనీలు తరలిపోతున్నాయ్

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గం పరిధిలోని మల్లవల్లిలో పేదలకు ఇళ్లు నిర్మించేందుకు 100 ఎకరాలు కేటాయించినట్లు చెప్పారు. జగన్ వచ్చిన తర్వాత ఆ భూముల్లో వైకాపా నేతలు మట్టి తవ్వుకుంటున్నారు తప్ప.. ఇళ్లు కట్టలేదని విమర్శించారు. మల్లవల్లి గ్రామస్థులతో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో నారా లోకేశ్ పాల్గొన్నారు. టీడీపీ సైకిల్ గుర్తులో ముందు చక్రం సంక్షేమానికి, వెనుక చక్రం అభివృద్ధికి నిదర్శనమన్నారు. రూ.200 పెన్షన్ని రూ.2000కి పెంచిన ఘనత టీడీపీకే చెల్లుతుందన్నారు. పెళ్లి కానుక, పసుపు కుంకుమ, చంద్రన్న బీమా లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను టీడీపీ అమలు చేసింది. మల్లవల్లిలో 1400 ఎకరాల భూములను కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కొంత మంది నాయకులు కొట్టేయాలని ప్రయత్నిస్తే టీడీపీ పోరాడింది. మల్లవల్లిలో భూములు కాపాడి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు చేసింది కూడా టీడీపీనే. విధ్వంసంతో జగన్ పరిపాలన మొదలు పెట్టారు. ప్రజావేదికనును కూల్చి వేసి పాలన మొదలు పెట్టారు. మీరు పాలిచ్చే ఆవుని వద్దనుకొని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారు. మల్లవల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 75వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. కేవలం సైకో పాలన వలన పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. అశోక్ లేలాండ్ లాంటి అనేక కంపెనీలను టీడీపీ తీసుకొస్తే.. జగన్ వాటిని తరిమేస్తున్నారు. అని లోకేశ్ విమర్శించారు. టీడీపీ హయాంలో పసుపుకుంకుమ కింద రూ.20 వేలు ఇచ్చేవారని, ఈ ప్రభుత్వంలో మాకు సాయం అందలేదని మల్లవల్లి మహిళలు లోకేశ్ ఎదుట మొరపెట్టుకున్నారు. పండగ కానుకలు కూడా జగన్ ప్రభుత్వం ఆపేసింది. ఇళ్లు నిర్మించుకున్న వారికి జగన్ ప్రభుత్వం బిల్లులు ఇవ్వడం లేదు. గ్రామంలో కొన్ని కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు లేదు. జగన్ ప్రభుత్వం మల్లవల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను నాశనం చేసింది. మాకు ఉద్యోగాలు లేకుండా చేశారు. ఉన్న కంపెనీలు అన్ని ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయి. 2వేల మందికి ఉద్యోగాలు కల్పించిన అశోక్ లేలాండ్ కంపెనీ జగన్ పాలనలో వెళ్లిపోయింది. గ్రామంలో వైఎస్ఆర్ జలకళ కింద బోర్లు వేయిస్తామని లంచం తీసుకొని బోర్లు వెయ్యకుండా మోసం చేశారు. అని మల్లవల్లి గ్రామస్థులు లోకేశ్ ఎదుట వాపోయారు.

చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై వాదనలు

మదనపల్లి క్రైమ్, ఆగష్టు 24, (మనం న్యూస్): మదనపల్లి ఏడీజే కోర్టులో చంద్రబాబు బెయిల్ పిటిషన్ పై గురువారం వాదనలు జరిగాయి. మదనపల్లి కోర్టుకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తరపు 20 మంది హైకోర్టు న్యాయవాదులు హాజరు కాగా, ప్రభుత్వం తరపున అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొనుగోలు సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి అబ్రహం కు సాయంత్రం వరకు ఇరువురు తమ వాదనలు వినిపించారు. అక్రమంగా హత్యాయత్నం కేసులు పెట్టి టిడిపి నాయకులను కార్యకర్తలను అభిమానులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చంద్రబాబు తరపు న్యాయవాదులు ఆరోపించగా. ప్రభుత్వం తరపు వచ్చిన అడిషనల్ అడ్వకేట్ జనరల్ ఉద్దేశ పూర్వకంగానే దాడులు చేసి వైసిపి కార్యకర్తలను పోలీసులను గాయపరిచి ఇబ్బందులు గురిచేసారని ఆరోపించారు. ఇద్దరి వాదనలను బెంచి సాయంత్రం వరకు పరిశీలించి కేసును సోమవారం నాటికి వాయిదా వేశారు. దీంతో బయటకు వచ్చిన చంద్రబాబు నాయుడు తరపు హైకోర్టు న్యాయవాదులు కోటేశ్వరరావు, హరిబాబు తదితరులు మీడియాతో మాట్లాడారు. వైసిపి రాజకీయాలు బ్రిటిష్ పాలనను తలపిస్తున్నా యని, రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని ఆరోపించారు. ఎక్కడ చూసినా కుట్రలు కుతంత్రాలతో పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. టిడిపి నాయకులను కార్యకర్తలను కావాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు. మేము దీన్ని సీరియస్ గా తీసుకుంటున్నాని వారు పేర్కొన్నారు. అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొనుగోలు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీసులపైనే దాడులు చేస్తుంటే రాజ్యాంగం ఉన్నట్లా.. లేనట్లా.. ఇలా అయితే సామాన్యుడు కూడా

తిరగబడే పరిస్థితులు తలెత్తేటట్లు చేస్తున్నారన్నారు. ముదివేడు రిజర్వాయర్ ను ఎన్జీటీలో కేసు వేసి అడ్డుకోవడం వెనక చంద్రబాబు నాయుడు హస్తం ఉందన్న అనుమానంతో గ్రామస్తులు వచ్చి నిలదీయడానికి నల్ల జెండాలతో నిరసన తెలుపారన్నారు. వారిని చూసి ఆక్రోశించిన చంద్రబాబు దాడులకు ఉసుగొల్పుతూ తరమండ్రా.. కొట్టండ్రా అంటూ రెచ్చగొట్టడం వల్లనే ఈ గొడవలు జరిగినట్లు చెప్పారు. ఈ విష సంస్కృతి అంగళ్లు నుంచి ప్రారంభించి పుంగునూరు వరకు కొనసాగించడం జరిగిందన్నారు. అంగళ్లు పుంగనూరు ఘటనల్లో పాల్పడ్డ వారికి బెయిల్ ఇస్తే చట్టాలపైన నమ్మకం పోతుందని తెలిపారు. సామాన్యుడు కూడా పోలీసులపై తిరగబడే పరిస్థితులు వస్తాయని తెలిపారు. ప్రజాస్వామ్యంపై గౌరవం పెరగాలంటే ఇలాంటి ఘటనలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోర్టులో వాదించినట్టు చెప్పారు.

పని మొదలుపెట్టిన 'ల్యాండర్ పేలోడ్'లు..

(మొదటిపేజీ తరువాయి)

ప్రకంపనలను, ఉపరితలంపైనున్న ప్లాస్మాలో మార్పులను, ఉపరితల థర్మల్ ధర్మాలను అంచనా వేస్తాయి. దీంతోపాటు రోవర్ మొబిలిటీ కార్యకలాపాలు ప్రారంభమైనట్లు చెప్పింది. చంద్రుడి కక్ష్యలో తిరుగుతున్న ప్రొపల్షన్ మాడ్యూల్లోని 'షేప్' సాధనాన్ని ఆదివారమే ఆన్ చేసినట్లు పేర్కొంది. ఇది భూమిని పరిశీలిస్తూ.. ఒక గ్రహంపై ఆవాసయోగ్య లక్షణాలు ఎలా ఉంటాయన్నది విశ్లేషిస్తుంది.

26న బెంగళూరుకు మోదీ..

'చంద్రయాన్-3' ప్రయోగం విజయవంతం కావడంపై ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించేందుకుగానూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 26న బెంగళూరు రానున్నట్లు సమాచారం. ఇస్రోకు చెందిన టెలిమెట్రీ, ట్రాకింగ్, కమాండ్ నెట్‌వర్క్ (ఇస్ట్రాక్) ఇక్కడే ఉంది. నగరంలో మెగా రోడ్ షో నిర్వహించడం ద్వారా ప్రధాని మోదీకి ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బీజేపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఆర్.అశోక తెలిపారు. పార్టీ జనరల్ సెక్రెటరీ బీఎల్ సంతోష్ నుంచి ఈ మేరకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. బ్రిక్స్ సదస్సు దృష్ట్యా ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో ఉన్న ప్రధాని మోదీ.. అక్కడినుంచి గ్రీస్ పర్యటనకు వెళ్లనున్నారు. ఆ తర్వాత భారత్‌కు చేరుకోనున్నారు.

మహారాష్ట్రలో జికా కలకలం

ముంబై, ఆగస్టు 24 : దేశంలో జికా వైరస్ మరోసారి కలకలం సృష్టిస్తున్నది. మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తికి జికా వైరస్ పాజిటివ్ గా తేలింది. దాంతో సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముంబయి చెంబూర్ సమీపంలోని ఎంవెస్ట్ వార్డులో నివాసం ఉంటున్న 79సంవత్సరాల వ్యక్తికి జికా వైరస్ సోకినట్లు తేలింది. ప్రస్తుతం అతడు పూర్తిగా కోలుకున్నాడని, బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పేర్కొన్నారు. సదరు వ్యక్తి జులై 19 నుంచి జ్వరం, ముక్కు మూసుకుపోవడం, దగ్గుతో సహా పలు లక్షణాలు కనిపించాయి. మొదట ఓ ప్రైవేటు వైద్యుడి వద్ద చికిత్స తీసుకున్నాడు. ప్రస్తుతం జికా వైరస్‌కు నిర్దిష్టంగా ఏ చికిత్స లేదు. నొప్పి నుంచి ఉపశమనం కోసం విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. జికా వైరస్‌ను తొలిసారిగా 1947లో ఉగాండాలోని జికా ఫారెస్ట్‌లో తొలిసారిగా గుర్తించారు. 2015లో అమెరికాలో, బ్రెజిల్‌తో పాటు పలు దేశాలకు సైతం వైరస్ సోకింది. ఆఫ్రికా, నైరుతి ఆసియా, పెసిఫిక్ ద్వీపాల్లో జికా వైరస్? కలకలం సృష్టించింది. 2016లో బ్రెజిల్‌లో ఈ వైరస్ కారణంగా సంక్షోభం ఏర్పడగా.. ఆ దేశాన్ని సంక్షోభాన్ని కుదిపేసింది. భారత్‌లో కేరళ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లోనూ కేసులు నమోదయ్యాయి. జికా వైరస్ సాధారణంగా దోమల ద్వారా వ్యాపిస్తుంది. ఏడిస్ దోమల కారణంగా సోకుతుంది. మనిషిని కుడితే.. జికా సోకే ప్రమాదం ఉంటుంది.

హిమాచల్‌ను వదలని ప్రకృతి విపత్తు

న్యూఢిల్లీ, ఆగస్టు 24 : ప్రకృతి ప్రకోపానికి హిమాచల్ ప్రదేశ్ ఉలిక్కిపడింది. కొండచరియలు విరిగి పడడంతో భారీగా జనావాసాలు కూడా కుప్పకూలాయి. వరదలతో అతలాకుతలమైన ఈ రాష్ట్రంలో తాజాగా కొండచరియ విరిగిపడటంతో పలు బహుళ అంతస్థుల భవనాలు కుప్పకూలిపోయాయి. శిథిలాల క్రింద చిక్కుకున్నవారిని కాపాడటం కోసం జాతీయ, రాష్ట్ర విపత్తు స్పంద నదళాలు హుటాహుటిన రంగంలోకి దిగాయి. కులుమండీ హైవేపై వందలాది వాహనాలు చిక్కుకున్నాయి. హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు ఇచ్చిన ట్వీట్‌లో కులులలో పరిస్థితి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వాణిజ్య భవనం కుప్పకూలిపోవడానికి సంబంధించిన వీడియో తనను తీవ్రంగా కలచివేసిందని చెప్పారు. అధికారులు ఈ ప్రమాదాన్ని ముందుగానే గ్రహించి, ఈ భవనాన్ని రెండు రోజుల క్రితమే ఖాళీ చేయించారని తెలిపారు. సీనియర్ పోలీసు అధికారి సంజయ్ కుందు మాట్లాడుతూ.. ఈ దుర్ఘటనలో ప్రాణనష్టం జరగలేదన్నారు. ముందు జాగ్రత్త చర్యగా ఈ భవనాన్ని ఇటీవలే ఖాళీ చేయించామన్నారు. రాష్ట్రంలో గురు, శుక్రవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్రంలో ఇప్పటికే అనేక చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

నేపాల్‌లో లోయలో పడ్డ పర్యాటక బస్సు

ఖాట్మండ్, ఆగస్టు 24 : నేపాల్‌లోని మాధేష్ ప్రావిన్స్‌లో గురువారం ఘోర ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఆరుగురు భారతీయ భక్తులతో పాటు ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. రాజస్థాన్ నుంచి భక్తులతో వెళ్తున్న బస్సు మాధేవ్ ప్రావిన్స్‌లోని బారా జిల్లాలో సిమారా సబ్ మెట్రోపాలిటన్ సిటీ వద్ద చురియమై ఆలయానికి దక్షిణంగా నదీతీరం వద్ద లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురు భారతీయులతో పాటు ఓ నేపాల్ పౌరుడు మృతి చెందాడని, మరో 19 మంది గాయపడ్డారని నేపాల్ అధికారులు తెలిపారు. ఘటన జరిగిన సమయంలో 26 మంది ప్రయాణికులతో పాటు ఓ నేపాలీ సైతం ఉన్నట్లు పేర్కొన్నారు. మృతుల సమాచారం అందించినట్లు పోలీస్ అధికారి ప్రదీప్ బహదూర్ ఛెత్రి తెలిపారు. ఘటనలో బస్సు డ్రైవర్ జిలామీ ఖాన్‌తో సహా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు బారా జిల్లా పోలీస్ కార్యాలయ చీఫ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హోబీంద్ర బోగటి తెలిపారు. ప్రమాద సమయంలో డ్రైవర్‌తో పాటు మరికొందరికి గాయాలయ్యాయని, చికిత్స తర్వాత అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. క్షతగాత్రులు మక్వాన్‌పూర్ జిల్లా హెతౌడాలోని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని వివరించారు. అయితే, నేపాల్‌లో రోడ్డు ప్రమాదాలు సాధారణమే. పేలవంగా ఉన్న రహదారి మౌలిక సదుపాయాలతో పాటు పర్వత ప్రాంతాలు ఎక్కువగా ఉండడంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతుంటాయి. నేపాల్‌లోని బాగ్మతి ప్రావిన్స్‌లో బస్సు నదిలో పడిపోవడంతో ఎనిమిది మంది మరణించగా.. 15 మంది వరకు గాయపడ్డారు.

విజయవాడలో భారీ అగ్ని ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారు. ఉదయం 5 గంటల సమయంలో అగ్నిప్రమాదం జరిగిందని వాచ్ మెన్ ఫోన్ చేశాడని షోరూం యజమాని సతీష్ చెప్పారు. షో రూమ్‌లో 500 కొత్త ద్విచక్ర వాహనాలు ఉన్నాయని, షోరూం వెనకున్న సర్వీస్ సెంటర్‌లో 150 వరకు బైకులు ఉన్నాయని పేర్కొన్నారు. సర్వీస్ వాహనాలు, కొత్త వాహనాలు కలిపి మొత్తం రూ.8 కోట్లకుపైగా నష్టం వాటిల్లిందని చెప్పారు. కొత్త వాహనాలకు ఇన్సూరెన్స్ పూర్తిగా వస్తుందని తెలిపారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

పాత బంగ్లాకు వెళ్లేది లేదు

న్యూఢిల్లీ, ఆగస్టు 24 : తుగ్లక్ లేన్‌లోని అధికారిక బంగ్లాకు వెళ్లేందుకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిరాకరించినట్లు పార్టీ వర్గాలు గురువారం ప్రకటించాయి. ఆ బంగ్లాకు తాను వెళ్లనని పేర్కొంటూ పార్లమెంటరీ హౌసింగ్ కమిటీకి ఆయన లేఖ రాసినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. జైలు శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించడంతో రాహుల్ ఎంపీ సభ్యత్వాన్ని ఇటీవల లోక్‌సభ సచివాలయం పునరుద్ధరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే 12తుగ్లక్ లేన్‌లోని బంగ్లాను తిరిగి ఆయనకే కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. దీనిపై తన సమ్మతి తెలియజేయాల్సిందిగా 15 రోజుల గడువు ఇచ్చింది. ఆ గడువు బుధవారంతో ముగిసింది. అయితే, పాత బంగ్లాకు వెళ్లేందుకు రాహుల్ ఆసక్తి చూపలేదని పార్టీ వర్గాలు పేర్కొ న్నాయి. దీంతో పార్లమెంటరీ హౌసింగ్ కమిటీ ఆయనకు మరో రెండు ఆప్షన్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. 7సేదార్‌గంజ్ లేన్, 3సౌత్ అవెన్యూ బంగ్లాలు ఎంచుకోవచ్చని హౌసింగ్ కమిటీ సూచించినట్లు సమాచారం.

సెప్టెంబర్‌లో జి20 సదస్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 24 : జి20 సదస్సు కారణంగా సెప్టెంబర్‌లో దేశరాజధాని ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించారు. సెప్టెంబరు 9, 10 తేదీలలో జి20 సదస్సు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో సెప్టెంబర్ 8 నుంచి 10వ తేదీ వరకు ఢిల్లీలో ఉన్న అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలూ మూసే ఉంటాయని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబరు 7 నుంచి 10వ తేదీ వరకు జీ 20 సమావేశాలు కొనసాగనుండగా.. ఆయా సభ్య దేశాల అధినేతల భేటీ మాత్రం 9, 10 తేదీల్లో జరగనుంది. జి20 శిఖరాగ్ర సమావేశం జరిగే మూడు రోజులూ ఢిల్లీ పూర్తిగా మూతపడనున్న సంగతి తెలిసిందే. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే ఢిల్లీ పోలీసులు కనివిని ఎరుగనిరీతిలో ఆంక్షలు విధించనుండటమే ఈ పరిస్థితికి కారణం. ఆంక్షలకు సంబంధించిన కసరత్తును పోలీసులు ఇప్పటికే పూర్తిచేయడంతో పాటు, వివిధ శాఖలకు సమాచారం కూడా అందించారు. విద్యా బోధనకు ఆన్‌లైన్ సేవలను ఉపయోగించుకోవాలని సూచిస్తున్న పోలీసులు ఆ సదుపాయం ఉన్నాలేకపోయినా పాఠశాలలను మూసేయాల్సిందేని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. వాణిజ్య సముదాయాలు, మాల్స్, మార్కెట్లు, ఇతర కార్యాలయాల కార్యకలాపాలను కూడా ఆ మూడు రోజుల పాటు మూసివేయాలని నిర్ణయించారు. ఏడవ తేదీ అర్ధరాత్రి నుంచి ఆంక్షలు అమల్లోకి రానున్నట్లు ప్రకటించాయి

తెలుగు సినిమా గర్వపడే క్షణమిది

(మొదటిపేజీ తరువాయి)

నేడు వరలక్ష్మీ వ్రతానికి ఏర్పాట్లు

- భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విస్తృత ఏర్పాట్లు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం

తిరుచానూరు, ఆగస్టు 24, మనం న్యూస్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఆగస్టు 25న నిర్వహించనున్న వరలక్ష్మీ వ్రతానికి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. తిరుచానూరులోని ఆస్థానమండపంలో గురువారం జేఈవో వరలక్ష్మీ వ్రతం ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, ఆగస్టు 25వ తేదీ శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆస్థానమండపంలో వరలక్ష్మీ వ్రతంను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు

స్వర్ణరథంపై శ్రీ పద్మావతి అమ్మవారు నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నట్లు చెప్పారు. 500 మంది గృహస్తులు నేరుగా టిక్కెట్లు కొనుగోలు చేసిఆస్థాన మండపంలో పాల్గొంటారని తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 778 మంది గృహస్తులు వర్చువల్ సేవ టికెట్లు బుక్ చేసుకున్నట్లు తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మరింత మెరుగ్గా ఏర్పాట్లు చేయాలని జేఈవో అధికారులకు సూచించారు. వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు తిలకించేందుకు వీలుగా ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేయాలని, అన్నప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు పంపిణీ చేయాలని ఆదేశించారు. భక్తులకు పంపిణీ చేసేందుకు కుంకుమ ప్యాకెట్లు, కంకణాలు, గాజులు సిద్ధంగా ఉంచుకోవాలని, భజన బృందాలను ఏర్పాటుచేయాలని హిందూ ధర్మప్రచార పరిషత్ అధికారులను ఆదేశించారు. అమ్మవారి ఆలయం, ఆస్థాన మండపం, ఇతర ప్రాంతాల్లో ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుద్దీపాలంకరణ చేపట్టాలని సూచించారు. వరలక్ష్మీ వ్రతాన్ని ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారాలు అందించేందుకు వీలుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆస్థానమండపంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన శ్రీవారి సేవకులు, పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులను సమకూర్చుకోవాలన్నారు. అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉండడంతో ముందస్తుగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అనంతరం జేఈవో అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇలు సత్య నారాయణ, వెంకటేశ్వర్లు, ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ఇఇలు మనోహర్, నరసింహ మూర్తి,ఏఈవో రమేష్, డిఈ ఎలక్ట్రికల్ చంద్రశేఖర్, ఆదనపు హెల్త్ ఆఫీసర్ డా.సునీల్,గార్డెన్ మేనేజర్ జనార్దన్ రెడ్డి, సూపరిండెంట్ శ్రీవాణి, ఆలయ అర్చకులు బాబుస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇన్చార్జి ఎంపీడీవోగా అనిల్ పదవి బాధ్యతలు

బంగారుపాలెం, ఆగస్టు 24, మనం న్యూస్: చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఇన్చార్జి తాసిల్దార్ గా అనిల్ ను నియమించినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న తాసిల్దార్ బెన్ రాజు కొన్ని కారణాల వలన ఆయనను జిల్లా కలెక్టర్ డిప్యూటీ తాసిల్దార్గా ఉన్న అనిల్కు ఇన్చార్జి తహసిల్దార్ గా జిల్లా కలెక్టరు ఉత్తరాల జారీ చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలో సక్రమ చేయకపోవడంతో తాసిల్దార్ గా ఉన్న బెం రాజును సస్పెండ్ వేటు వేయడంతో అనిల్ కు ఇన్చార్జిగా ఇచ్చినట్లు తెలిపారు.నన్ను నమ్మి నాకు ఇంచార్జ్ చేస్తారుగా ఇవ్వడము సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం వైస్ ఎంఏపీ శిరీష్ రెడ్డి. తన తండ్రి అయిన మాజీ సమితి అధ్యక్షులు వైయస్సార్ పార్టీ జిల్లా పెద్దైన ఎం ఈ గిరి పంచాయతీ మాజీ సమితి అధ్యక్షులు తులసీ రామకృష్ణారెడ్డి పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు ఇన్చార్జిగా నియమించిన తాసిల్దార్ అనిల్కు పూలమాల చేసి సాల వల కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువు వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

తుమ్మపూడి కోటేశ్వరరావుకు సంతాప సభ కార్యక్రమం

కుప్పం, ఆగస్టు 24, మనం న్యూస్ : ద్రావిడా యూనివర్సిటీ లో ప్రముఖ సాహితీవేత్త, పరిశోధకులు, ఆచార్యులు తుమ్మపూడి కోటేశ్వరరావు 24.08.2023న దివంగతులవడం పట్ల వర్శిటీ తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఆయనకు సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వర్శిటీ రెక్టార్ ఆచార్యటి. అనురాధ మాట్లాడుతూ ప్రముఖ సాహితీవేత్త తుమ్మపూడి కోటేశ్వరరావు మనమధ్యన లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన మరణం సాహిత్యలోకానికి తీరని లోటని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ద్రవిడ వర్శిటీలో ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు కొంతకాలం పాటు పనిచేశారని గుర్తు చేశారు. మేరునగధీరుడు, గొప్ప సాహితీవేత్త అయిన ఆయన ఆముక్త మాల్యదను అవపోశన పట్టిన మహావ్యక్తి అని కొనియాడారు. తెలుగు సాహిత్యం ఉన్నంత వరకు ఆయన్ను మనం స్మరించుకుంటూనే ఉంటామన్నారు. అనంతరం తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్యవి. పళని, ఆచార్య కె.శ్రీదేవి, ఆచార్య అరవింద్ కుమార్లు ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు గారితో ఉన్న అనుబంధం గురించి వివరించారు. అనంతరం ఆయన మరణం పట్ల రెండు నిముషాల పాటు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ బోదన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు, పి ఆర్ ఓ దుర్గ ప్రవీణ్ పాల్గొన్నారు.

గుడుపల్లి మండలంలో 18వ రోజు ప్రారంభమైన సైకిల్ యాత్ర

కుప్పం, ఆగస్టు 24, మనం న్యూస్: కుప్పం నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు వేంకటేష్ ఆధ్వర్యంలోసైకిల్ యాత్ర చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ =. చంద్రశేఖర్, త్రిలోక్, జి. ఎం. రాజు సతేంద్ర, మాజీ జెడ్పిటిసి బెటప్ప, క్లస్టర్ ఇంచార్జ్ హేమంబర్ గౌడు, కుప్పం మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్ సర్పంచ్ నారాయణ,, మాజీ ఆత్మ చైర్మన్ చంద్రప్ప, నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు రాజేంద్ర, యూనిట్ ఇంచార్జిలు తెలుగు యువత ఐటీడీపి మహిళలు నాయకులు కార్యకర్తలు అందరు కలిసి గుడుపల్లి పంచాయతీ లోని కాడేపల్లి గ్రామంలో, పొగురుపల్లి, దాసమానిపల్లి, కొడతనపల్లి, సంగనపల్లి పంచాయతీ లలో సైకిల్ యాత్ర చేపట్టడం జరిగింది.

చంద్రయాన్- 3 నమూనాని తయారుచేసిన విద్యార్థులు

కాణిపాకం, ఆగస్టు 24, మనం న్యూస్ : చంద్రయాన్ 3 విజయవంతం అయినా సందర్భంగా పూతలపట్టు నియోజకవర్గం అగరంపల్లి కాణిపాకం ఉన్నత పాఠశాల విద్యార్థులు విన్నూత్న రీతిలో చంద్రయాన్ 3 రాకెట్ నమూనాను తయారుఅనంతరం మానవ హారంగా ఏర్పడి చంద్రయాన్ 3 విజయవంతం భారతీయ శాస్త్రవేత్త లు జిందాబాద్ అంటూ నినాదాలుఈ సందర్భముగా ఉపాధ్యాయు లు, విద్యార్థులు మాట్లాడుతూ భారత దేశపు శాస్త్రవేత్తలు ప్రతు ష్టాత్మఖంగా చంద్రయాన్ 3 ని చంద్రునిపై ఉపాధ్యాయులు విద్యార్థు లు ఆనందం వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ కాలనీపై కాస్త కరుణ చూపండి సార్లూ

- ప్రజా ప్రతినిధులకు,అధికారులకు కాలనీ వాసుల విన్నపము

గుర్రంకొండ, ఆగస్టు 24, మనం న్యూస్: గుర్రంకొండ ఇందిరమ్మ కాలనీలో మొదటి విడత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మంజూరు చేసిన 624 కాలనీ ఇండ్లు,మరియు వైసిపి ప్రభుత్వంలో జగనన్న కాలనీ ల మంజూరైన 288 ఇండ్లు కలిపి సుమారు 900 దాకా కుటుంబాలు ఉన్నాయి. ఇన్ని కుటుంబాలలో ఎంత మంది చిన్న పిల్లలు ఉన్నారు,ప్రాథమిక విద్య అభ్యసించు వారు ఎందరున్నారు, నిరుద్యోగులు ఎందరున్నారు అన్న విషయం వాలంటీర్ల వద్ద పూర్తి సమాచారం ఉంటుంది.కాలనీలో 5 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నారు,ప్రాథమిక పాఠశాలలకు పోయే విద్యార్థులు ఉన్నారు కానీ కాలనీకి సంబంధించి అంగన్వాడీ కేంద్రము కానీ, ప్రాథమిక పాఠశాల కానీ లేవు. కాలనీ వాసులు అంగన్వాడీ కేంద్రానికి, ప్రాథమిక పాఠశాలలకు వెళ్లాలంటే కిలోమీటర్ దూరం వెళ్ళాలి.అలాగే గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. అందులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద రోడ్డు ప్రక్కన,తాలీం వీధి మరియు పోలేరమ్మ గుడి సమీపంలో రేకుల షెడ్లు వేసినట్లు సమాచారం.అందులకు మాకు చాలా సంతోషం అన్ని సౌకర్యాలు ఊరిలోనే

కాకపోతే కాలనీ వాసులను ఇక్కడి ప్రజలను అధికారులు,ప్రజా ప్రతినిధులు కాస్తా గుర్తుంచుకొని మాపై కరుణ చూపి ఇందిరమ్మ కాలనీలో ప్రజా ఉపయోగ భవనాలు నిర్మించుటకు వదిలిన గ్రీన్ ల్యాండ్ నందు కాలనీ ప్రజానీకం కోసం ఒక అంగన్వాడీ కేంద్రము,ఒక గ్రంథాలయము, ఒక ప్రాథమిక పాఠశాల, ఒక మినరల్ వాటర్ కేంద్రము ఏర్పాటు చేసి కాలనీ వాసులకు సహాయము చేయవలయునని న్యాయ మైన కాలనీ వాసుల కోర్కెలు తీర్చాలని ప్రజా ప్రతినిధులను,అధికారులను కోరుతున్నట్లు గుర్రంకొండ ఇందిరమ్మ కాలనీ వాసులు తెలిపారు.

కబ్జాదారుల నుండి కాపాడండి

- లేకుంటే కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటాం
- రామచంద్రాపురంలో ఓ కుటుంబం ఆవేదన

రామచంద్రాపురం, ఆగస్టు 24, మనం న్యూస్: భూకబ్జాదారుల నుండి కాపాడాలంటూ ఓ కుటుంబం విలేకర్లను ఆశ్రయించింది. తమకు న్యాయం చేయలంటూ రామచంద్రాపురం మండలం రామాపురం పంచాయితీ రెడ్డి నగర్ కు చెందిన చిట్టిబాబు, ప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులు గురువారం మీడియా కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుడు చిట్టిబాబు మీడియాతో మాట్లాడుతూ రామాపురం పంచాయతీ రెడ్డి నగర్ లో 104 సర్వే నెంబర్ లో 7 ఎకరాల భూమి తమకు వారసత్వంగా వచ్చిందని చెప్పారు. తిరుపతికి చెందిన గిరిధర్ రెడ్డికి తమ చిన్నాన్న లు ఇద్దరు తమ వాటలో భాగంగా 2008లో 2.40 ఎకరాలు విక్రయించగా మిగిలిన 4 ఎకరాల భూమి తండ్రి వారసత్వంగా తమకు వచ్చిందన్నారు. వారి దగ్గర భూమికి సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోయినా పదేళ్లుగా దౌర్జన్యంగా తమ భూమి మొత్తాన్ని కబ్జా చేసి తమను చిత్ర హింసలకు గురుచేస్తున్నారని ఆరోపించారు. తాము

కోర్టును ఆశ్రయించగా ఆ భూవివాదం కేసు కోర్టులో నడుస్తోందని చెప్పారు. ఈ కేసు విషయంగా తమ భూమిలో నోటీస్ బోర్డు ఏర్పాటు చేయడంతో వై.గిరిధర్ రెడ్డి, అతడి భార్య లావణ్యమ్మలు కలిసి రౌడీలను పెట్టించి బోర్డు పీకేశారని ఆరోపించారు. కోర్టు నిబంధనలు ధిక్కరించడంతో తాము పోలీసులను ఆశ్రయించగా పోలీసు ఉన్నతాధికారులు ఒత్తిడితో రామచంద్రాపురం పోలీసులు కబ్జాదారులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. తమను కబ్జాదారుల నుండి కాపాడి న్యాయం చేయకపోతే తమ కుటుంబం మొత్తం మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకోవడమే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.

పుదిపట్ల పంచాయతీలో చెవిరెడ్డి పెళ్లి కానుక

- తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా తల్లిదండ్రులకు అందజేత

తిరుపతి రూరల్, ఆగస్టు 24, మనం న్యూస్: ఇద్దరు ఒక్కటై సరికొత్త దాంపత్య జీవితాన్ని ఆరంభించనున్న నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సొంత నిధులతో పెళ్లి కానుకను అందించి ఆశీర్వదిస్తున్నారు. గురువారం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని పుదిపట్ల పంచాయతీకి చెందిన రెండు జంటలకు పెళ్లి కానుకలను తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కానుకలను వారి తల్లిదండ్రులు అందుకున్నారు. ఈ కానుకలో నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు, 2 గ్రాముల బంగారు తాళిబొట్టు, రెండు గ్రాములు వెండి కాలిమెట్లు, శ్రీవారి కల్యాణోత్సవ లడ్డు, వడ, అమ్మవారి పసుపు, కుంకుమ, పసుపుదారం వధూవరులకు పెళ్లి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పంపిన గ్రీటింగ్ కార్డు ఉంటాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అందిస్తున్న కానుకల పట్ల వధూవరులు, తల్లిదండ్రులు ప్రశంసలు కురిపించారు. అనంతరం మోహిత్ రెడ్డికి పెళ్లి ఆహ్వాన పత్రికను అందజేశారు. నూతన వధూవరులు చాముండేశ్వరి, ఢిల్లీబాబు,

లావణ్య, భారతిలకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకులు బడి వెంకటేష్ యాదవ్, మల్లారపు శ్రీరాములు, యువజన విభాగం అధ్యక్షుడు పందిటి గోపి, పంచాయితీ అధ్యక్షుడు మల్లారపు మహేంద్ర, జన్నపాగు నాధముని, మల్లరపు నాగులు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నవాజ్ బాషాకు చెందిన బస్సు అద్దాలు ధ్వంసం

మదనపల్లి క్రైమ్, ఆగష్టు 24, మనం న్యూస్ : మదనపల్లిలో ఎమ్మెల్యే నవాజ్ భాషాకు చెందిన బస్సు అద్దాలను చీకిల బైలు గ్రామస్తులు ధ్వంసం చేశారు. గురువారం సాయంత్రం చోటు చేసుకున్న ఘటన పై రూరల్ సీఐ సత్యనారాయణ కథనం మేరకు. బెంగళూరు నుంచి మదనపల్లికి వస్తున్న బస్సు చీకిల బైలుకు రాగానే జమ్ముకుంటపల్లి వద్ద రెండు బైకులపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో గ్రామానికి చెందిన బి. నాగేంద్ర (28) తీవ్రంగా గాయపడగా గమనించిన గ్రామస్తులు బస్సు అద్దాలు ధ్వంసంచేసి గాయపడిన బాధితున్ని చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదన పల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై మదన పల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఓటర్ల జాబితాను తనిఖీ చేసిన ఈఓఆర్డి షబీనా

రామసముద్రం, ఆగస్ట్ 24, మనం న్యూస్: రామసముద్రం మండలం, చంబకూరు గ్రామ పంచాయతీ, దీన్నిమీద హరిజన వాడ గ్రామంలో మండల ఈవో ఆర్డి షబీనా ఆధ్వర్యంలో గురువారం ఓటర్ల యొక్క జాబితా ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెంబకూరు పంచాయతీలోని 218 విభాగంలోని ఓటర్లు సుమారు 120 ఓటర్లు కాప్పల్లి పంచాయతీలోని 219 విభాగంనకు నమోదైన సందర్భంగా వాటిని వెంటనే చెంబకూరు పంచాయతీలోని 218 విభాగంకు నమోదు చేయాలని కాప్పల్లి సచి వాలయం సిబ్బంది వారికి మరియు చంబకూరు సచివాలయం సిబ్బంది వారికి తెలియజేశారు. మరియు 18 సంవత్సరాలు పైబడిన వారు వెంటనే కొత్త ఓటర్ కార్డుకు నమోదు చేసు కోవాలని, మరణించిన వారు మరియు పెళ్లయిన వారి ఓటర్లను తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చెంబకూరు గ్రామ పంచాయతీ వీఆర్వో శేఖర్, కాప్పల్లి సచివాలయం వెల్ఫే ర్ అసిస్టెంట్ నారాయణస్వామి, చంబ కూరు218విభాగం బి ఎల్ఏ సుధాకర్, గ్రామస్తులు శంకర, నారాయణ, రాజేష్, నర సింహులు, అజ్జమరెడ్డి పల్లి ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

కె.భార్గవ్ చందన నూతన వధూవరులకు పెళ్లి కానుక పంపిణీ

చంద్రగిరి, ఆగస్టు 24, మనం న్యూస్ : చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. పెండ్లి జరుగుతున్న కుటుంబాలకు నూతన వధూవరులకు పెళ్ళికానుకను అందించడం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో గురువారం మండల పరిధిలోని తొండవాడ గ్రామపంచాయతీ అరుణా కాలనీకి చెందిన సి. దుర్గా చందు నూతన వధూవరులు అదేవిధంగా చంద్రగిరి కొత్తపేట దాసరి వీధి చెందిన కె భార్గవ్ చందన నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు బంగారు తాళిబొట్టు, కాలికి మెట్టెలు, నల్లపూసల దండ, పసుపు, కుంకుమ, స్వీట్ బాక్సుతో పాటు గ్రీటింగ్ కార్డ్ నూతన వధూవరులకు ఇస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అజీజ నశ్రత్, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ కమిటీ మెంబర్ కోలా మల్లికార్జున, ఎస్ మస్తాన్, కోలా బుజ్జి, కోలా అనిల్, వార్డు మెంబర్లు సుగుణ, సుమతి, తొండవాడ డివిజన్ అధ్యక్షులు నాగరాజు, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, సురేష్ యాదవ్, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

నూతన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి రూ.10 వేలు విరాళం

గుర్రంకొండ, ఆగస్టు 24, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా గుర్రంకొండలో నూతనంగా నిర్మించి సెప్టెంబర్ 1,2,3, తేదీలలో విగ్రహ ప్రతిష్ఠ జరుగనున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి కలకడ మండలం గుడిబండ గ్రామం చొక్కన వాండ్ల పల్లికి చెందిన ఎన్ఆర్ఐలు చెనిక్కాయల శివశంకర్, బాలచందర్ సోదరులు 10 వేల రూపాయల విరాళాన్ని గుర్రం కొండకు చెందిన శోభనాల రమేష్(డ్రిప్ రమే ష్),విజ్జి రాయల్ సుంకర,సోమిశెట్టి శంకర(బట్టీల శంకర), తోట గణేష్ల ద్వారా ఆలయ ధర్మ కర్త ఇనుగొండ సుబ్రమ ణ్యంకు అందజేశారు.

జిల్లాలో ద్వైవార్షిక పథకాల మంజూరులో 6303 మందికి లబ్ది

- జిల్లా కలెక్టర్

తిరుపతిటౌన్, ఆగష్టు 24, మనం న్యూస్: అర్హతగల ప్రతి ఒక్కరూ నవరత్నాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి పరిశీలన చేసి ద్వై వార్షిక విధానంలో అర్హత గల వారికి లబ్ది కలిగేలా నిర్ణయించిన నేపద్యంలో జిల్లాలో 6303 మందికి రూ. 9.28 కోట్లు మంజూరు జరిగిందని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అన్నారు.గురువారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి అర్హతగల లబ్దిదారులకు ద్వై వార్షిక నగదు జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించగా, జిల్లా కలెక్టరేట్‌లో గౌ. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని వీక్షించే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు. గౌ. ముఖ్యమంత్రి ద్వైవార్షిక నగదు జమ చేసే కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా ఒకటికి రెండుసార్లు క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించడం జరుగుతుందని అన్నారు. గత మాసంలో జగనన్న సురక్ష నిర్వహించామని ఏ కారణం చేతనైనా అర్హత కలిగి పథకాల అందని లబ్దిదారులను కూడా గుర్తించామని, ప్రతి ఆరు మాసాలకు అర్హత గుర్తించి పథకాలు అందిస్తున్నామని, అందులో భాగంగా నేడు 4 వ సారి ద్వై వార్షిక విధానంలో అర్హతగల వారికి లబ్ది కలుగుతున్నదని అన్నారు. ఇప్పటికీ ఎవరైనా అర్హత గలిగి పథకాలు అందకుండా వుంటే మరో 30 రోజుల సమయం వుందని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నేడు 4 వ సారి ద్వైవార్షిక విధానంలో నగదు జమ వైఎస్ఆర్ ఆసరా 1121 మందికి రూ. 2.76 కోట్లు, జగనన్న వసతి దీవెన 1279 మందికి రూ. 1.12 కోట్లు, జగనన్న విద్యా దీవెన 1559 మందికి రూ. 2.39 కోట్లు, అమ్మ ఒడి 669 మందికి రూ. 1 కోటి, చేదోడు 1209 మందికి రూ. 1.21 కోట్లు, ఇబిసి నేస్తం 324 మందికి రూ. 49 లక్షలు , మత్స్యకార బరోసా 6 మందికి .రూ. 60 వేలు, నేతన్న నేస్తం 7 మందికి రూ. 17 లక్షలు, వ్యవసాయ శాఖకు సంబందించి 129 మందికి రూ. 80 వేలు లబ్ది చేకూరింది. అనంతరం లబ్దిదారులకు రూ. 9.28 కోట్ల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి.వెల్ఫేర్ ఆఫీసర్ చెన్నయ్య, డి

ఎల్ డి ఓ సుశీలాదేవి, మెప్మా పిడి రాదమ్మ , డిఆర్‌డిఎ , మెప్మా అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి సన్మానించిన కురుబ నాయకులు

తిరుపతి, ఆగస్టు 24, మనం న్యూస్ : టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ని తన స్వగృహం పద్మావతీ పురంలో కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాశ్ బాబు కరుణాకర్ రెడ్డికి దుశాలువతో సన్మానించి శుభాకాక్షలు తెలిపారు. రెండవ సారి టీటీడీ పాలకమండలి చైర్మన్ కావడం పూర్వ జన్మ సుకృతం అని, మీకు ఆ దేవ దేవుడు ఇంకా మంచి కార్యక్రమాలు చేయడానికి శక్తిని ఇవ్వాలని కోరారు.కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్య ప్రకాష్ బాబు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామికి భక్తుడైన శ్రీ భక్త కనకదసు పేరుని తిరుమలలో కొత్తగా నిర్మించే సత్రాలకు పేరుని పెట్టాలని,విగ్రహం అలిపిరి కూడలి వద్ద గానీ, కొత్తగా నిర్మిస్తున్న రహదారుల కూడలిలో ఒక్క చోట కనక దాసు విగ్రహం పెట్టి కూడలిగా నామకరణం చేయాలని, కోరడం జరిగింది. చైర్మన్ సానుకూలంగా స్పందించారని తెలియజెచారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కుమార్ కురుబ సంఘం ఉపాధ్య క్షులు, మంగిరి రెడ్డప్ప తిరుపతి జిల్లా అధ్యక్షులు,గుడ్లూరు శ్రీనివాసులు, చేర్లోపల్లి మల్లయ్య,హరనాథ్, శంకరయ్య, రఘురాం, పోతయ్య, నాగసుబ్బయ్య,గౌతమ్, శివరామ్ తది తర కురుబ నాయకులు పాల్గొన్నారు.

తెదేపా నాయకులు అక్రమ కేసులపై నిరసన

వి. కోట, ఆగస్ట్ 24, మనం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగాతెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై బనాయిస్తున్న తప్పుడు కే సులను నిరసిస్తూ వి.కోటలో రిలే నిరాహారదీక్షకు దిగిన టిడిపి నేతలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే గొంతులను అణగదొక్కేందుకు ఈ ప్రభుత్వం పోలీసుల ను పావులుగా వాడుకుని అక్రమ కేసులు బనాయిస్తోందని ఆరో పించారు. కేసులతో ఎలాంటి సంబంధంలేని వి.కోట తెలుగుదేశం పార్టీముఖ్య నేతలపై పుంగనూరులో అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిం చారు.తక్షణం కేసులతో సంబంధంలేని వాళ్లపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చే స్తూ అర్హనగ్న ప్రదర్శన చేపట్టారు. ప్రజలందరూ ఈ ప్రభుత్వ ధమనకాండ ము గమనిస్తు న్నారని త్వరలోనే వారికి బుద్ధి చెప్పే రోజులు సమీపించాయన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మాజీ ఏఎంసి చైర్మన్ రామ చంద్ర నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు ధీరజ్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు కురుబల వినతి

తిరుపతి, ఆగస్టు 24, మనం న్యూస్ : కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్య ప్రకాష్ బాబు, కులనాయకులు కలెక్టర్ వెంకటరమణారెడ్డిని కలసి తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో కురుబలు ఏ దుర్కుంటున్న పలు సమస్యలను వినతిపత్రం రూపంలో అందజేశారు. అనంతరం ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రాలకు దేశ నలుమూలలనుండి కురుబ కులస్తులు వస్తుంటారని తిరుమల తిరపతిలో అతిథి గృహాల నిర్మాణల కోసం స్థలం కేటాయించాలని కలెక్టర్‌నీ కోరామన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో కురుబ సంఘం స్టేట్ ఉపాధ్యక్షులు రెడ్డి కుమార్ గౌడ్, తిరుపతి జిల్లా అధ్యక్షులు మంగిరి రెడ్డెప్ప, గుండ్లూరు శ్రీనివాసులు, తది తరులు పాల్గొనడం జరిగింది.

బిల్వోలు రిజిష్టర్ మెయింటైన్ చేయాలి

- తిరుపతి ఓటర్ల నమోదు అధికారి హరిత

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 24, మనం న్యూస్: బూత్ లెవల్ ఆఫిసర్లు (బిల్వోలు) క్రమబద్ధమైన రిజిష్టర్ ను మెయింటైన్ చేసి, పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటి సెనెట్ హల్లో గురువారం బిల్వోలకు జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ హరిత మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు ప్రధానమైన ఓటర్ల జాబితాను తీసుకు వచ్చే ప్రక్రియలో బిల్వోలదే ప్రధాన పాత్ర అని, క్షేత్రస్థాయిలో బిల్వోలు పర్యటించి ఖచ్చితమైన లెక్కలతో ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఇటీవల విజయవాడలో ఎన్నికల సంబంధిత అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో తెలియపరిచిన విషయాలపై బిల్వోలకు కమిషనర్ హరిత వివరంగా తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ఓటర్లు నమోదు సమయంలోనూ, అదేవిధంగా ఓటర్ల జాబితా నుండి మరణించిన వ్యక్తుల పేర్లు తీసి వేసే సమయంలో ఫారమ్ 6,7,8 మార్గదర్శాలను పాటించాలని, ఖచ్చితమైన చట్టబద్ధ ఆధారాలతో నమోదు చేయడం, తీసివేయడం జరిగేలా వుండాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లను ఓటర్ల జాబితా పరిశిలనకు తీసుకెల్లెందుకు వారికి తెలియజేయాలన్నారు.ఓటర్ల జాబితా సవరణలో ఏవైనా సమస్యలు ఉన్నప్పుడు ఏ.ఈ.ఆర్.ఓల దృష్టికి తీసుకురావాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళిశ్వర్ రెడ్డి, తిరుపతి అర్బన్ తహశీల్దార్ వెంకటరమణ, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, ఈ.డి.టి. జీవన్ పాల్గొన్నారు.

రుక్సానా హత్య కేసులో ప్రధాన సూత్రధారి అయేషా అరెస్ట్

- అయేషా అరెస్టుతో 11కు చేరిన నిందితులు
- మరో నిందితురాలికోసం గాలింపు
- సంబంధం లేని వ్యక్తులు కేసుపై కామెంట్లు చేస్తే చర్యలు తప్పవు
- డీఎస్పీ కేశప్ప

మదనపల్లి క్రైమ్, ఆగష్టు 24, మనం న్యూస్: మదనపల్లెలో ఇటీవల జరిగిన మహిళా లెక్చరర్ రుక్సానా హత్య కేసు నిందితుల్లో ప్రధాన సూత్రధారి ఆయేషాను ఎట్టికేలకు గురువారం టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఆయేషా అరెస్టుతో ఇప్పటి వరకు 11మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని డీఎస్పీ కేశప్ప, టూటౌన్ సీఐ మురళీకృష్ణ తెలిపారు. గురువారం స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ. స్థానిక బికే పల్లి కాలనీకి చెందిన మహిళా అధ్యాపకురాలు రుక్సానా హత్య కేసులో ప్రధాన సూత్రధారి మరియు పాత్రధారి అయిన అయేషాను కర్ణాటకలోని చింతామణిలో బుధవారం సాయంత్రం అదుపులోకి తీసుకుని గురువారం అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ నెల మూడున మహిళా అధ్యాపకురాలు రుక్సానా హత్య కేసును. జిల్లా ఎస్పీ గంగాధరరావు సూచనల మేరకు ఛాలెంజ్‌గా తీసుకొని లోతుగా దర్యాప్తు చేపట్టామన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు మొత్తం12 మందిని నిందితులను గుర్తించి 15 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. ఇందులో అయేషాతో కలిపి ఇప్పటి వరకు 11 మందిని అరెస్టుచేసి రిమాండ్ పంపగా, మరో నిందితురాలు పరారీలో ఉన్నారన్నారు. ఆమె కోసం ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి ముమ్మరంగా గాలిస్తున్నట్లు వివరించారు. త్వరలో ఆమెను కూడా అరెస్టు చేసి జైలుకు పంపుతామని పేర్కొన్నారు. ముఖ్యంగా కేసు నమోదు, అరెస్టులపై ఇతరులు జోక్యం చేసుకోరాదన్నారు. అలా జోక్యం చేసుకుంటే వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. టెక్నికల్ ఆధారాలు, పక్క ఎవిడెన్స్‌తోనే కేసులో ప్రమేయం ఉన్న నిందితులను మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదుతోనే అరెస్టు చేశామని తెలిపారు. హద్దు మీరు ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కేసును తప్పుదోవ పట్టించే విధంగా ఎవరు ప్రయత్నం చేయరాదని సూచించారు. ఈ కేసులో జిల్లా ఎస్పీ గంగాధర రావే దగ్గర నుండి నిందితుల కోసం సలహాలు సూచనలు తెలియజేశారని, ఎస్పీకి నిందితులు ఎవరెవరు అన్నది టెక్నికల్ ఆధారాలతో నివేదించామని చెప్పారు. కేసును సిబిఐకి అప్పగించాలని చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని అలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం వల్ల ఇన్వెస్టిగేషన్ దెబ్బతింటుందని చెప్పారు. వస్తున్న వదంతులను ఎవరు నమ్మవద్దని అలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడవద్దని తెలిపారు.

తిరుమల తొలి పౌరుడు శ్రీ తిరుమలనంబి

- ఆచార్య చక్రవర్తి రంగనాథన్
- వేడుకగా శ్రీతిరుమలనంబి 1050వ అవతార మహోత్సవాలు

తిరుమల, అగస్ట్ 24. మనం న్యూస్: తిరుమల శ్రీవారికి పుష్ప కైంకర్యం, మంత్రపుష్ప కైంకర్యం, వేదపారాయణ కైంకర్యం, ఇతర కైంకర్యాలు చేసి తిరుమల తొలి పౌరుడిగా శ్రీతిరుమలనంబి నిలిచారని తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య చక్రవర్తి రంగనాథన్ పేర్కొన్నారు. ప్రముఖ వైష్ణవాచార్యులు శ్రీతిరుమలనంబి 1050వ అవతార మహోత్సవం గురువారం తిరుమలలోని శ్రీవారి ఆలయ దక్షిణ మాడ వీధిలోగల శ్రీతిరుమలనంబిఆలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య చక్రవర్తి రంగనాథన్ కీలకోపన్యాసం చేశారు. శ్రీవారి కైంకర్యాలు చేసేందుకు శ్రీతిరుమలనంబి973వ సంవత్సరంలో తిరుమలకు చేరుకున్నారని తెలిపారు. శ్రీతిరుమలనంబి స్వయాతన శ్రీభగవద్ రామానుజులవారికి మేనమామ అన్నారు. శ్రీమద్ రామానుజాచార్యులకు రామాయణంలోని రహస్యార్థాలను చెప్పి, విశిష్టాద్వైత మతానికి పునాది వేశారని తెలియజేశారు. ఇంతటి పాండిత్యం గలతిరుమలనంబితన జీవితం మొత్తాన్ని స్వామివారి కైంకర్యానికి అంకితం చేసి శ్రీవారి చేత తాత అని పిలిపించుకున్నారని, ఈ కారణంగా నేవారికి తాతాచార్య వంశీయులుగా పేరు వచ్చిందని వివరించారు. తిరుమలనంబి దివ్యచరితామృతం పుస్తకావిష్కరణ ఈ సందర్భంగా తిరుమలనంబికి సంబంధించిన విశేష అంశాలతో రచించిన తిరుమలనంబి దివ్యచరితామృతం పుస్తకాన్ని ఆవిష్కరించారు. విజయవాడకు చెందిన పాలకొలను వెంకటరామిరెడ్డి ఈ పుస్తకాన్ని తెలుగులో రచించారు. దీన్ని గిద్దలూరుకు చెందిన గంటా మోహన్ రెడ్డి ఇంగ్లీషులోకి, బెంగళూరుకు చెందిన రంజని కన్నడ భాషలోకి అనువదించారు. అనంతరం తిరుమలనంబి జీవిత విశేషాలపై 16 మంది పండితులు కూలంకషంగా ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో తిరుమలనంబివంశీకులు కృష్ణమూర్తి తాతాచార్యులు, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ పురుషోత్తం, తాతాచార్య వంశీయులు పాల్గొన్నారు.

లక్ష్యం కోసం అలుపెరుగక శ్రమిస్తుంటే విజయం పొందవచ్చు

శ్రీకాళహస్తి, ఆగస్టు 24, మనం న్యూస్: పట్టుదలతో లక్ష్యం కోసం అలుపు ఎరగకుండా శ్రమిస్తే విజయం సాధించవచ్చని జనసేన సైనికుడు మధు సైకిల్ యాత్రలో ప్రెస్మీట్లో పేర్కొన్న ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర భవిష్యత్తును మార్చాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. హైదరాబాద్‌కు చెందిన మధు అనే జనసైనికుడు పవన్ కళ్యాణ్ గారు సీఎం అవ్వాలనే సంకల్పంతో హైదరాబాద్ నుంచి తిరుపతికి సైకిల్ యాత్రను ప్రారంభించి ఆ యాత్రలో భాగంగా శ్రీకాళహస్తి చేరుకోవడం జరిగింది. ఆ విషయం తెలుసుకున్న చిత్తూరు జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి కొట్టేసాయి గారు మధుని సగౌరవంగా ఆహ్వానించి అతనికి ఆతిథ్యమిచ్చి స్థానిక జనసేన నాయకులతో కలిసి పార్టీ విషయాల గురించి చర్చించడం జరిగింది. మరియు అతని విజయ యాత్ర విజయవంతం కావాలని, అలాగే తన కోరుకున్నట్లు పవన్ కళ్యాణ్ గారు సీఎం కావాలని కోరుకుంటూ తన వంతుగా తన సాయశక్తుల జనసేన విజయం కోసం పోరాడుతానని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాధవ మహేష్, చిరంజీవి, రాఘవ, ఢిల్లీ బాబు, నారాయణ, రామ్మోహన్ పాల్గొనడం జరిగింది.

బొల్లినేని జగన్నాథం నాయుడుచే రాజయోగ ఆశ్రమానికి సిమెంటు బస్తాలు విరాళం

శ్రీకాళహస్తి, ఆగస్టు 24, మనం న్యూస్: మండలంలోని ఎగువ గొల్లపల్లి గ్రామంలో ఉన్న అచల పరిపూర్ణ రాజయోగ ఆశ్రమం ప్రహరీ గోడ నిర్మాణానికి రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జె.కె స్టిల్స్ అధినేత బొల్లినేని జగన్నాథం నాయుడు సిమెంటు బస్తాలను విరాళంగా అందజేసి ఆయన తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ఎవరికి ఎప్పుడు ఎటువంటి కష్టం వచ్చినా తానున్నానంటూ ముందుగా వచ్చే మంచి వ్యక్తిత్వం గల వ్యక్తి జగన్నాథం నాయుడు అని అన్నారు. అలాగే ఆశ్రమ ప్రహరీ కూడా నిర్మాణానికి సిమెంటు బస్తాలను విరాళంగా అందజేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని జగన్నాథం నాయుడు అనుచరులు, జగరాజుపల్లి రమేష్ పాల్గొన్నారు.

శ్రీశ్రీ నల్ల గంగమ్మ తల్లికి వెండి కవచనానికి విరాళం

శ్రీకాళహస్తి, ఆగస్టు 24, మనం న్యూస్: శ్రీకాళహస్తి బహుదూర్ పేట తెట్టు వద్ద వెలిసియున్న శ్రీ శ్రీ నల్ల గంగమ్మ తల్లికి ఒక కేజీ వెండి కవచానికి 80,116 రూపాయలు కాయం సుబ్బరామిరెడ్డి, పూల రామకృష్ణారెడ్డి, మైనంపాటి దయాకర్, పోలూరు గోపాల్ సంయుక్తం గా కలిసి విరాళం ఆలయ చైర్మన్ కంఠా రమేష్ కు అందజేశారు. ఆల య కమిటీ సభ్యులు విరాళం అందజేసిన దాతలకు తీర్థ ప్రసాదాల ను దయచేసి వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యాదగిరి, అనిల్, పూజారి గుణ, కుప్పయ్య తదిత రులు పాల్గొన్నారు

భక్తులకు నాణ్యమైన ఆహారమందించే దిశగా ఎఫ్ఎస్ఎస్ఎఐ చర్యలు

- తిరుపతిలో అత్యాధునిక ల్యాబ్ ఏర్పాటు
- హోటల్ నిర్వాహకులకు ఎఫ్ఎస్ఎస్ఎఐ ఆధ్వర్యంలో శిక్షణ

తిరుపతిటౌన్, ఆగస్టు 24, మనం న్యూస్: తిరుమలకు వచ్చే భక్తులకు నాణ్యమైన, ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించే దిశగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఫ్ఎస్ఎస్ఎఐ) పలు చర్యలు తీసుకోనుంది. ఎఫ్ఎస్ఎస్ఎఐ ఆధ్వర్యంలో తిరుపతిలోని తాజ్ హోటల్‌లో గురువారం నాడు 41వ సెంట్రల్ అడ్వయిజరీ కమిటీ సమావేశం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఈవో ధర్మారెడ్డి పిలుపు మేరకు ఎఫ్ఎస్ఎస్ఎఐ అధికారులు తిరుమలను సందర్శించారు. తిరుమలలో ఆహార నాణ్యత, అన్న ప్రసాదం, లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రం, నీటి సరఫరా తదితర అంశాల నిర్వహణను మరింత మెరుగు పర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎఫ్ఎస్ఎస్ఎఐ సిఇవో జి.కమలవర్ధనరావు, ఏపీ ఫుడ్ సేఫ్టీ కమీషనర్ జె. నివాస్, ఇతర అధికారులు టిటిడి ఈవోతో చర్చించారు. తిరుపతిలో అత్యాధునిక ఆహార నాణ్యత టెస్టింగ్ ల్యాబ్ ను ఏర్పాటు చేసేందుకు సుముఖతను వ్యక్తం చేశారు. అలాగే భక్తులకు ఆరోగ్యవంతమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు టిటిడి సహకారంతో హోటళ్ల నిర్వాహకులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, టిటిడి కలిసికట్టుగా పనిచేసి భక్తులకు నాణ్యమైన ఆహారాన్ని అందించే దిశగా చర్యలు తీసుకోనున్నారు. తిరుపతి వేదికగా నిర్వహించిన ఎఫ్ఎస్ఎస్ఎఐ సెంట్రల్ అడ్వయి జరీ కమిటీ సమావేశం సందర్భంగా ఆ దిశగా అడుగులు వేయనున్నారు.

భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి

- అధికారులతో రైతులు ఆవేదన

రాప్తాడు, ఆగస్టు 24 ,మనం న్యూస్: రాప్తాడు మండల కేంద్రం సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న పాల డైరీ ఏర్పాటుకు మా భూములు ఇచ్చేదిలేదని రాప్తాడుకు చెందిన ఆయకట్టు రైతులు ఆందోళనకు దిగారు. రాప్తాడు పొలంలోని సర్వే నంబరు 274లో దాదాపు ఆరేళ్ల క్రితం 12.70 సెంట్లు రెవెన్యూ విభాగం వారు భూ సేకరణ చేసి ఏపీఐఐసీకి అప్పగించారు. ఇందులో భాగంగా గాయత్రి ప్రైవేట్ మిల్క్ డైరీ ఏర్పాటుకు 02/05/2023వ తేదీన ఏపీఐఐసీ వారు 7.90సెంట్లు కేటాయించారు. మిల్క్ డైరీ యాజమాన్యం పొలంలోకి గురువారం వచ్చి చదును చేస్తుండగా సమాచారం అందుకున్న భూయజమానులు అక్కడికి చేరుకుని అడ్డుకున్నారు. రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి వచ్చి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతపురం ఆర్డీవో మధుసూదన్, ఏపీఐఐసీ జడ్ఎం వరప్రసాదరావు అక్కడికి చేరుకోగా వారితో ఆయకట్టు రైతులు తీవ్ర వాగ్వాదానికి దిగారు. వీరికి మద్దతుగా వైసీపీ, సీపీఐ, సీపీఎం నాయకులు మద్దతు పలికారు. తమ భూములు ప్రభుత్వానికి అప్పచెప్పి దాదాపు ఆరేళ్ల గడిచినా నేటికీ నష్టపరిహారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే మంచి పరిశ్రమ స్థాపిస్తారనుకుంటే ప్రైవేటు డైరీ ఏర్పాటుకు తమ భూములు కేటాయించడం ఎంతవరకు సమంజసమని అనంతపురం ఆర్.డి.ఓ మధుసూదన్, ఏపీఐఐసీ జడ్ఎం వరప్రసాదరావు, తహశీల్దార్ లక్ష్మీనరసింహను ప్రశ్నించారు. రాప్తాడు చెరువులో హంద్రీనీవా నీరు ఉన్నాయని తాము పంటలు పెట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు అదేవిధంగా ప్రస్తుత మార్కెట్ రేట్ ప్రకారం ఎకరం రూ.3 కోట్లకుపైగా ధర ఉంటే మా భూములకు మాత్రం ఎకరాకు రూ.8 లక్షలు మాత్రమే ఇస్తామనడం భావ్యం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ మిల్క్ డైరీ ఏర్పాటుకు మా భూములు ఇచ్చేది లేదన్నారు. దీనిపై ఆర్డీఓ మధుసూదన్ మాట్లాడుతూ అసైన్డ్ భూములు భూసేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వం సేకరించిందని రైతులు తమ ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఇవ్వకపోవడం వల్లే నష్టపరి హారం ఇవ్వలేకపోయామని ఇప్పటికైనా మీరు భూములకు సంబంధించి పత్రాలు సమర్పిస్తే వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామన్నారు. భూమి రైతులకు తిరిగి ఇవ్వడం కుదరదని, రైతులంతా కలిసి ఆర్డీఓ ఆఫీసుకు వచ్చి మాట్లాడాలని కోరారు. రైతులు మాట్లాడుతూ ఇక్కడ మంచి పరిశ్రమ ఏర్పాటు చేస్తే చదువుకున్న నిరుద్యోగ యువతకు మంచి ఉద్యోగం, ఉపాధి కలుగుతుందన్నారు. డైరీ ఏర్పాటు చేస్తామంటే మాకు ఎటువంటి పరిహారం అవసరం లేదని.. మా భూములు మాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైసీపీ కన్వీనర్ జూటూరు శేఖర్, యాత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, మరూరు ఆది, నారాయణస్వామి, సాకే చంద్ర, చిట్రా వెంకటేష్, సీపీఐ సాకే నాగరాజు, సీపీఎం పోతులయ్య ఉన్నారు.

అవినీతిలో ముందంజ అభివృద్ధిలో వెనుకంజ

- మారని కుడెరు మండల తలరాత
- నత్త నడకన సాగుతున్న మండల అభివృద్ధి

కూడేరు, ఆగస్టు 24, మనంన్యూస్ : ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని కూడేరు మండలం అత్యంత పేరు గాంచినదిగా ఒకప్పుడు పేరుండేది. రాను రాను ఈ పేరు కాస్త అవినీతికి మారు పేరు కుడేరు మండలంగా పేరు కెక్కింది.ఎందుకంటే ఈ మండలంలో ఒక్క సంగమేశ్వర గుడి అత్యంత ప్రాచీనమైన దేవాలయంగా పేరు చరిత్ర పుటలలో పేరును సంపాదించింది. కానీ నిత్య కళ్యాణం పచ్చ తోరణంలా వెలుగొందే సంగమేశ్వర దేవాలయం నేడు కళ్యాణ కట్టలు లేక కనీసం పూజారి నిత్యం స్వామి వారి సన్నిధిలో ఉండటానికి కుడా గదులు లేదు.మండల పరిధిలో ఉన్న రహదారులు మరుట్ల కుడేరు ప్రధాన రహదారుల నిర్మాణం అస్తవస్తంగా తయారయ్యింది. ఇంతవరకు కుడా ఈ రోడ్డుకు పురోగతి లేదు.ఇక మండల తహశీల్దార్ కార్యాలయంలో అవినీతి పుట్టలు పుట్టలుగా పెరిగిపోతుంది.ఇక రాజకీయ నాయకుల పరిస్తితి మరి దారుణంగా ఉంది ఇరు పార్టీలు ఓటు బ్యాంక్ కోసం రాజకీయంగా ఈ మండలాన్ని వాడుకుంటున్నారు తప్ప అభివధి మాత్రం జరగట్లేదు. మండల ఎంపీపీ గా బాధ్యతలు చెప్పటినా నారాయణరెడ్డి మండలానికి రహదారులు కావచ్చు సరిపడా నిధులు సమకుర్చటంలో విఫలమయ్యారు అనే చెప్పవచ్చు. ఇక పేదలకు దేవాలయంగా భావించే కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మందుల అరకొరగా అందుబాటులో ఉండటంతో ప్రజలందరూ ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతున్నారు. ఇక వ్యవసాయ కేంద్రానికి వస్తే అన్ని తప్పుల తడకలుగా రిపోర్టులు వస్తూ ఉంటాయి. వేసిన పంట ఒకటి ఐతే ఆన్ లైన్ నమోదు ఇంకొక పంట ఇలా మండల వ్యాప్తంగా అవినీతి తాండవిస్తుంది.ప్రతి ఎలక్షన్స్ సమయం వచ్చే సరికి ఈ మండలాన్ని కేవలం ఎన్నికల స్టంట్ గా వాడుకోవటమే తప్ప ఈ మండలాన్ని అభివధి పరచటంలో ఇరు పార్టీలు వైఫల్యం చెందాయి. కనీసం ఇప్పటికైనా కుడేరు మండల యొక్క గొప్పతనాన్ని సంగమేశ్వర యొక్క వైభవాన్ని నాలుగు దిక్కులు వినిపించేలా చేసి మండలాన్ని అభివద్ధి పథంలో నడిపించాలని ఆశిద్దాం.

పంచాయితీ స్వచ్ఛభారత్ కార్మికుల నిరసన

- పంచాయతీ కార్మికులు పేరుకే ప్రథమ పౌరులు..!
- పారిశుద్ధ్య కార్మికులపై ప్రభుత్వానికి చిన్న చూపా..?

పరిగి, ఆగస్టు 24, (మనం న్యూస్): సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పంచాయతీ కార్మికులు మరియు స్వచ్ఛభారత్ కార్మికులు మూడు రోజులు సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గురువారం నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా నాయకులు జడ్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికులు గత 20 సంవత్సరాలు నుండి చాలీచాలని వేతనాలతో వంశపారంపర్యంగా ఈ పని చేస్తూ మండలాలు పంచాయతీలు గ్రామాలు రోజుకు 8 గంటలు శుభ్రం చేస్తూ ప్రజలు రోగాల బారిన పడకుండా అనునిత్యం పరిశుభ్రతపై దష్టి పెట్టి గ్రామాలను పరిశుభ్రం చేస్తుంటే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు సకాలంలో అందించడంలో విఫలమయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. ఇదే సందర్భంగా పరిగి మండల కార్యదర్శి లింగారెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ పారిశుద్ధ్య కార్మికులు పేరుకే ప్రథమ పౌరులుగా మారారే తప్ప..? కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుద్ధ కార్మికులపై చిన్న చూపు చూస్తూ కనీస వేతనాలు కూడా ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారని, రాజకీయ ప్రజా ప్రతినిధులకు ఉన్న అర్హతలు కూడా వారికి అందజేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ అస్తవ్యస్తం అయ్యేవిధంగా నేడు ప్రభుత్వాలు నడుచుకోవడం సమంజసం కాదన్నారు. దుర్వాసన వస్తున్న వాటిని తన చేతుల ద్వారా తీస్తూ ఎంతో పరిశుభ్రంగా ఉంచుతూ సేవ చేస్తున్నారు కరోనా టైంలో ప్రాణాలకు తెగించి ఎలాంటి సేఫ్టీ మెజర్స్ ప్రభుత్వం ఇవ్వకపోయినా అలాగే పనిచేసి ప్రజలను కరోనాకు గురి కాకుండా పణంగా పెట్టి గ్రామాల పరిశుభ్రత గా ఉంచి వారిపై చిన్నచూపు తగదు అన్నారు. ఇదే సందర్భంగా విఆర్ఓ రాము మాట్లాడుతూ.. కరోనా విపత్కర పరిస్థితులలో ప్రభుత్వం కార్మికులను పొగుడుతూ వాళ్లకి గాలి మాటలు చెబుతూ వేతనాల పెంచకుండా ఉద్యోగ భద్రత కల్పించకుండా సేఫ్టీ మెజర్స్ ఇవ్వకుండా మాయమాటలు చెప్పి నేడు పారిశుద్ధ్య కార్మికుల జీవితాలలో చీకటిని నింపారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే పరిశుభ్రత కరువై రోగాల బారిన పడటం ఖాయమన్నారు. ఏది ఏమైనప్పటికీ పారిశుద్ధ్య కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిన్న చూపు..? తగదన్నారు. కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు ఇవ్వాల్సిన వేతనం 21000గా ఉన్నదని వాటిని వెంటనే అమలు చేయాలన్నారు. అత్యున్నత న్యాయస్థానం తీర్పులు ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పందించకుండా కార్మికులను దగా చేస్తున్నది జగన్మోహన్ రెడ్డి గతంలో ప్రతిపక్షంలో ఉండగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ రాష్ట్రవ్యాప్తంగా నేను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చి నాలుగేళ్లు పూర్తి అవుతున్న వాటి ఊసే లేదన్నారు. ఇప్పటికి కూడా వారికి కనీసం ఈఎస్ఐ పీఎఫ్ కూడా కల్పించిన పాపాన పోలేదు ఇలాంటి సందర్భంలో చాలా కాలం నుండి కిందిస్థాయి నుంచి దశలవారీగా ఉద్యమాలు చేస్తూ విధి లేని పరిస్థితుల్లో కార్మికులు సమ్మెలోకి వెళ్లవలసిన పరిస్థితి ప్రభుత్వం కల్పించిందన్నారు. కార్మికులకు కనీస అవసరాలు అయినా చీపరు గడ్డిపారా గ్లౌజులు మాస్కులు ఇతర పనిముట్లు కూడా ఇవ్వని దుస్థితిలో ఉండడం బాధాకరం అలాగే స్వచ్ఛభారత్ కార్మికులకు నెలలకొద్దీ బకాయిలు ఉంచడం దురదష్టకరం కార్మికులు నెలపొడుపున పని చేస్తే వారికి ఇవ్వవలసిన జీతం ఇవ్వకపోతే కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలి ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేని పక్షంలో మిగతా అన్ని కార్మిక సంఘాలను ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలియజేశారు. ఎంపీడీవో సరస్వతికు వినతిపత్రం అందజేసి ఈ సందర్భంగా కార్మికుల డిమాండ్లు ముందు ఉంచారు.

1. కనీస వేతనం 21000 ఇవ్వాలి
2. ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలి.
3. స్వచ్ఛభారత్ కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలి.
4. జీవో 57 132 680 అమలు చేయాలి.
5. గౌరవ హైకోర్టు తీర్పును అమలు పరచాలి.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, పరిగి మండలం కార్యదర్శి లింగారెడ్డి, ఏపీ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సజ్రాయప్ప, పరిగి సెక్రెటరీ రామంజి, కోడిగేపల్లి పంచాయతీ యూనియన్ సెక్రటరీ కొల్లాయప్ప, కెవిపిఎస్ రమణ, కార్మికులు ఆచారప్ప, నారాయణ, కవిత, దాలక్క, సునీత, అనసూయమ్మ, స్వచ్ఛభారత్ కార్మికులు లక్ష్మీ నరసమ్మ, నాగమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమీర్ హైదర్ ఖాన్ నగర్ (48వ వార్డు) పేదలకు సౌకర్యాలు కల్పించాలి

- ఇళ్ల పట్టాలు, ఇంటి పన్ను, రోడ్లు, మురికి కాలువలు, మంచినీటి కుళాయిలు వేయాలి

కర్నూలు, ఆగస్టు 24, మనం న్యూస్ : కర్నూల్ నగరంలోని 48 వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ నగర్‌లో గురువారం రోడ్డు పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన నగర మేయర్ బి.వై. రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే ఆఫీస్ ఖాన్ లను సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ నగర్ కార్యదర్శి ఎం. రాజశేఖర్ కలిసి వినతి పత్రం ఇచ్చారు. పేద ప్రజలు గుడిసెలు వేసుకొని గత 20 సంవత్సరాల నుండి అక్కడే జీవనం సాగిస్తున్నారు. వారికి రోడ్లు లేవు, మురికి కాలువలు, మంచినీటి సౌకర్యం లేవు అమత పథకం కింద మంచినీళ్ల పైప్ లైన్లు వేశారు అయితే నీళ్లు సరిగా రావట్లేదు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కొందరికి పేర్లు లేకుండా ఇంటి పన్ను వేశారు. చిన్నపాటి వర్షం వ చ్చిన కాలనీలో రోడ్లన్నీ బురదమయ మై నడవడానికి కూడా సాధ్యం కాని పరిస్థితి ఏర్పడుతన్నది. కావున తమరు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి కాలనీవాసులకు మౌలిక వసతులు కల్పించి పట్టాలు ఇప్పించగలరని కర్నూలు ఎమ్మెల్యే శ్రీ ఎంఏ హఫీజ్ ఖాన్‌ని కర్నూల్ నగర మేయర్ రామయ్యని కోరారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు మహబూబ్ బాషా మహిళా సంఘం నాయకురాలు షానాజ్ స్థానిక నాయకులు స్థానిక నాయకులు నాగేంద్ర నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

పరిగి బస్ స్టాండ్‌లో చిరు వ్యాపారులను ఆదుకోండి

హిందూపురం రూరల్, ఆగస్టు 24, మనంన్యూస్ : హిందూపురం మున్సిపాలిటీ నందు పరిగి బస్టాండ్‌లో ల్సేల్ కూరగాయల మార్కెట్ వారి కోసం నూతనంగా నిర్మిస్తున్న తాత్కాలిక షెడ్లు వలన ఇన్ని సంవత్సరాలుగా అక్కడ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని జీవిస్తున్న వందకుపైగా కుటుంబాలు పరిస్థితి దయనీయంగా మారింది. విషయం తెలుసకున్న టీడిపి నాయకులు అక్కడికి చేరుకుని మద్దతుగా నిలిచారు. వారితో మాట్లాడినారు. పేదలు అయిన చిరు వ్యాపారులను అన్యాయం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఫోన్లో కమిషనర్‌తో మాట్లాడినారు. ల్సేల్ కూరగాయల మార్కెట్‌కు పరిగి బస్ స్టాండ్ పడమరగా సిండికేట్ ఫార్మర్ సొసైటీ వున్న ప్రదేశంలో కేటాయిస్తున్నట్లు కౌన్సిల్ తీర్మానం జరిగిందని ఇప్పుడు పరిగి బస్టాండ్‌లో మిగతా ప్రాంతంలో కూడా షెడ్లు నిర్మాణానికి పూనుకోవడం అన్యాయమని దీనివల్ల ప్రయాణికులకు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకొని చిరు వ్యాపారులకు ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని లేకుండా తాము ఆందోళనకు దిగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్, తెలుగు మహిళ పార్లమెంట్ అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి పరిమళ, బిసి సెల్ పట్టణ అధ్యక్షులు దుర్గా నవీన్, రాష్ట్రఅంగన్వాడీ కార్యదర్శి వెంకటలక్ష్మి తదితరులు పోల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువ రైతు మృతి

డి. హీరేహాల్, ఆగస్టు 24, మనం న్యూస్ : మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో వ్యవసాయ పొలంలో యువరైతు విద్యుత్ ఘాతంతో మరణించాడు. వివరాలు ఇలా మల్లికేతి గ్రామానికి చెందిన రవికుమార్ 25 సంవత్సరాల యువరైతు చర్లోపల్లి గ్రామం నందు నాలుగు ఎకరాల పొలం గుత్తకు తీసుకుని వ్యవసాయ పనులు చేస్తుండగా పొలంలో నీరు కట్టే సమయంలో మోటార్ ఆన్ చేయడానికి వెళ్లి విద్యుత్ షాక్‌తో రవికుమార్ మతి చెందినట్లు స్థానిక ప్రజలు తెలియజేశారు.విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ యువ రైతుకు 30లక్షల నష్టపరిహారాన్ని చెల్లించవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక మంది రైతులు మతి చెందిన ఈ ప్రభుత్వం పరిహారం అందించలేకపోయిందని ఇది విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు. వెంటనే రైతులకు పరిహారం అందించని యెడల మతుల కుటుంబాలను కలుపుకుని ఏపీ రైతు సంఘం తరపున రాబోవు రోజులలో నిరసన చెపడతామని హెచ్చరించారు.

మాతృభాష తల్లి పాలవంటిది

- ఏపీ మోడల్ ప్రిన్సిపల్ డా గంగుల నాగరాజు

బేతంచేర్ల, ఆగస్టు 24, మనం న్యూస్ : మాతభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని మాతభాష వారోత్సవాలను ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రారంభించారు. మాతభాష ప్రాధాన్యత గురించి వ్యక్తి సమాజాభివద్ధికి మాతభాష ఎలా దోహదకారో చర్చించారు వ్యాసరచన పోటీ, కవితల పోటీ నిర్వహించారు నీతి పద్యాల వ్యాప్తి గురించి చర్చిస్తున్నార. మాతభాష మాధుర్యం మాటలకందనిదని తెలుగు అధ్యాపకుడు రామాంజనేయులు కొనియాడారు. మాతభాషను బోధించే అవకాశం రావడం అదష్టమని శివప్రసాద్ పేర్కొన్నారు. మాతభాష వారోత్సవాలలో ప్రిన్సిపల్ డా గంగుల నాగరాజు మాట్లాడుతూ కవిగా పుట్టడం పూర్వజన్మ సుకతం అని కవులు సమాజ మనుగడకు దిక్సూచి లాంటి వాళ్ళని పేర్కొన్నారు గిడుగు వెంకట రామమూర్తి దగ్గర నుంచి వీరేశలింగం వరకు మాతభాషకు ప్రాముఖ్యతను ఇచ్చిన వారిలో ఎందరో ఉన్నారు. నన్నయతో మొదలైన సాహిత్యం పరవస్తు చిన్నయ్య వరకు ఎంతో శాఖోపశాఖలుగా విస్తరిల్లింది మానవ సమాజ అభివద్ధికి మాతభాష తల్లిపాల వంటిదని తల్లిపాల మాధుర్యం మాతభాషలోనే ఉందని కవి అష్టావధాని,ప్రిన్సిపల్ గంగుల నాగరాజు అన్నారు ప్రతి ఒక్కరూ మాతభాషను మరువకూడదని భాష లేని నాడు శ్వాస లేదని చెప్పారు ప్రముఖ కవుల చిత్రపటాలను ప్రదర్శించారు.కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

టిడ్కో హౌసింగ్ యూనిట్ల తనిఖీ



కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, ఆగస్టు 24, మనం న్యూస్ : జగన్నాథ గట్టులోని జగనన్న నగర్ - 10,000 టిడ్కో ఇళ్ళులో, 2064 లబ్దిదారులకు అప్పించెందుకు సకల సౌకార్యాలతో సిద్ధంగా ఉన్న వాటిని గురువారం కమీషనర్ భార్గవ్‌తేజ్ పరిశీలించారు. నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, తలుపులు, కిటికీలు వంటి మౌలిక సదుపాయాలు నిశితంగా పరిశీలించారు. మిగిలిన ఇళ్లను త్వరలో పూర్తి చేసి లబ్దిదారులకు అప్పగించాలని కమిషనర్, అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో టిడ్కో ఎస్.ఇ.రాజశేఖర్ గారు, డి.ఇ.రవి గుప్త, ఏ.ఇ. రాజు పోర్షియా, ఇ.ఇ.శేషసాయి, డి.ఇ.రవి ప్రకాష్ నాయుడు, డి.ఇ.నరేష్, టిపిఆర్వో వెంకట లక్ష్మి ,సిఎఫ్‌టిసి డా. పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకులు తెదేపాను గెలిపించుకోవాలి

- రాష్ట్రటిడిపి అధ్యక్షుడు వలసల రామకృష్ణ

బేతంచర్ల,ఆగస్టు 24,మనం న్యూస్ : పట్టణంలో టిడిపి కార్యాలయంలో వాల్మికుల పోరుబాట కార్యక్రమాన్ని డోన్ నియోజకవర్గ వాల్మికుల సాధికార కన్వీనర్ టైలర్ రాముడు అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు వలసల రామకష్ణ నంద్యాల జిల్లా వాల్మీకుల అధ్యక్షుడు బోయ రామకష్ణ జిల్లా అధికార ప్రతినిధి గోవిందా నాయుడు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ మహాకావ్యం రామాయణాన్ని ప్రపంచానికి అందించిన మెన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి వారి వారసులే నేడు బొయలుగా వాల్మీకులుగా పిలుపబడుతున్నారు రాష్ట్రంలో 31 లక్ష మంది వాల్మీకులు బొయలు ఉన్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం రాకముందు వాల్మీకులను ఎస్టీల జాబితాలతో చేరుస్తానని హామీలు ఇచ్చారు అధికారంలోకి వచ్చి తర్వాత బోయల గురించి పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల ఆరు నెలలైనా పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వం ఎన్నికల ముందు బొయలను మోసం చేయడానికి రాయలసీమ నాలుగు జిల్లాలలో మాత్రమే పరిగణంలోకి తీసుకొని తీర్మానంలో మోసం చేశాను వాల్మీకుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హడావిడి చేశారే తప్ప సంక్షేమానికి ఒక రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు నియమించిన వారికి కూర్చోడానికి కార్యాలయం లేవన్నారు వాల్మీకు ల బోయలను ఎస్టీ జాబితాలో వారి హక్కులు సాధించుకోవాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని వచ్చే ఎన్నికలలో మన్నె సుబ్బారెడ్డిని గెలిపించుకుని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి మనమందరం కలిసికట్టుగా పోరాడాలని అన్నారు మండల అధ్యక్షుడు ఉన్నం ఎల్ల నాగయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి రావడానికి అందరం కలిసి పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలన్నారు కార్యక్రమంలో డోన్ మండల టిడిపి అధ్యక్షుడు సలింద్ర శ్రీనివాసులు మిద్ది పల్లె గోవిందు గుడిసె మద్దిలేటి మండలం ఉస్మాన్ బుక్కాపురం లక్ష్మన్న ముద్దారం స్వాములు బాలరాజు ఆవుల రామకష్ణ తదితరులు పాల్గొన్నారు

వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

దేవనకొండ. ఆగస్టు 24, మనం న్యూస్: దేవనకొండ మండలంలో పనిచేస్తున్న వివో ఏలుకు ఉద్యోగ భద్రత కల్పించాలని అధ్యక్షులు పరమేష్ అన్నారు. గురువారం స్థానిక శ్రీ శక్తి భవనం నందు ఏపిఎం రమేష్‌కు విఓఏల తో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గత 24 సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద మహిళలకు ఆర్థికంగా సామాజికంగా చైతన్యవంతులను చేయుట కొరకు గ్రామీణ ప్రాంతంలోని నివసించే నిరుపేద మహిళలను సంఘాలుగా ఏర్పాటు చేసి వారికి క్రమక్రమంగా ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేస్తూ మహిళలకు అనునిత్యం అండుబాటులో ఉండి వారికి ప్రభుత్వం మరియు సర్ప్ అమలు పరిచే ప్రతి కార్యక్రమాన్ని వారి చెంతకు చేరుస్తూన్నమన్నరు. అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు మొదలగునవి మహిళలకు అందించడం జరుగుతుందన్నారు. నిరుపేద గ్రామీణ మహిళల గడప వద్దకు చేరువేయుట లో వివో ఏలు కీలక పాత్ర వహిస్తున్నారు అయినా మాకు ఇంతవరకు ఎటువంటి ఉద్యోగ భద్రత లేదు కావున మా సమస్యల పరిష్కారం చేసేందుకు కషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో, ఉపాధ్యక్షులు మునిస్వామి, కార్యదర్శి కష్ణవేణి, ఉప కార్యదర్శి వెంకటేష్, సూరన్న మరియు వినోద్, మిన్నల హుస్సేన్, రాణి ఈశ్వరి, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఖాతాల్లో రు.8.30 కోట్లు జమ

- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

నంద్యాల ప్రతినిధి, ఆగస్టు 24. మనం న్యూస్: నవరత్నాలు ద్వారా వివిధ సంక్షేమపథకాలకు సంబంధించి డిసెంబరు 2022 నుంచి జూలై 2023 వరకు అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ధి పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 7,216 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రు.8.30 కోట్లు జమ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద రాష్ట్రవ్యాప్తంగా 2,62,169 మంది అర్హులకు లబ్ధి చేకూరుస్తూ బటన్ నొక్కి వారి ఖాతాల్లో రూ.216.34 కోట్లు జమ చేసే బహత్తర కార్యక్రమాన్ని లైవ్ ద్వారా జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, హస్తకళల డైరెక్టర్ సునీత అమతరాజ్, డిఆర్డిఏ పీడి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, సంక్షేమ శాఖ డిడి చింతామణి తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాల కింద అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ధి పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 7,216 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రు.8.30 కోట్లు జమ చేశామన్నారు. ఇందులో వైయస్సార్ ఆసరా కింద 32 స్వయం సహాయక సంఘాలకు చెందిన 313 మంది లబ్ధిదారులకు 52.04 లక్షలు, జగనన్న వసతి దీవెన పథకం కింద 1,295 మంది లబ్ధిదారులకు రూ.1.17 కోట్లు, జగనన్న విద్యా దీవెన పథకం కింద 1,470 మంది లబ్ధిదారులకు రూ. 2.17 కోట్లు, అమ్మఒడి కార్యక్రమం కింద 629 మంది లబ్ధిదారులకు రూ.81.77 లక్షలు, జగనన్న చేదోడు కార్యక్రమం కింద 2,471 మంది లబ్ధిదారులకు రూ.2.47 కోట్లు, ఈ బీసీ నేస్తం కింద 337 మంది లబ్ధిదారులకు రూ.50.55 లక్షలు, వైయస్సార్ నేతన్న నేస్తం పథకం కింద 15 మంది లబ్ధిదారులకు రూ.3.60 లక్షలు, వైయస్సార్ రైతు భరోసా కింద కింద 686 మంది లబ్ధిదారులకు 59.37 లక్షలు వెరసి మొత్తం రు. 7,216 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రు.8.30 కోట్లు జమ చేశామని కలెక్టర్ వివరించారు.ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తోన్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం కూడా ఇచ్చి మరీ ఏడాదికి రెండు పర్యాయాలు ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్, హస్తకళల డైరెక్టర్ తదితరులు అర్హులైన లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.

జేకేసి మానిటరింగ్ సెల్ అండ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

- జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్

నంద్యాల ప్రతినిధి, ఆగస్టు 24. మనం న్యూస్ : జగనన్నకు చెబుదాం – స్పందన ఫిర్యాదుల సత్వర పరిష్కారం కోసం కలెక్టరేట్లో జేకేసి మానిటరింగ్ సెల్ అండ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంబిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ కారిడార్ లో జేకేసి మానిటరింగ్ సెల్ అండ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలు ప్రారంభించారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ అన్ని శాఖల స్పందన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి సంబంధించి మానిటరింగ్ చేసేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. స్పందన ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని 24 గంటల లోపల స్పందన పోర్టల్ లో పరిశీలించి నిర్ణీతకాల పరిమితిలోగా పరిష్కరించేందుకు వీలుగా సంబంధిత అధికారులతో మానిటరింగ్ చేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన పనులు.. పురోగతి అంశాలు, జగనన్నకు చెబుదాం – స్పందన పరిష్కారాలపై ప్రజల సంతప్తి, అసంతప్తులు, జిల్లాలో చేపడుతున్న వివిధ రకాల సర్వేలు తదితర అంశాలపై సమాచారాన్ని సేకరించినందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ దోహదపడుతుందన్నారు ఇందులో డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అడిషనల్ కోఆర్డినేటర్లు, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది తదితరులు నిత్యం పర్యవేక్షిస్తుంటారని కలెక్టర్ వివరించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఓవరాల్ ఇన్చార్జిగా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఎం సీఈఓ వ్యవహరిస్తారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

పారదర్శకంగా ఉపాధి పనులు నిర్వహించాలి

మహానంది, ఆగస్టు 24, మనం న్యూస్. మండలంలో ఉపాధి హామీ పథకం ప్రకారం పనులను పారదర్శికంగా నిర్వహించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ అంబుడ్స్ పర్సన్ సురేంద్ర కుమార్ తెలిపారు. గురువారం మహానంది సమీపంలోని చెంచు లక్ష్మీ గూడెం ను సందర్శించారు. అక్కడ వారి జీవనోపాదికి ఫారెస్ట్ భూములను అప్పగించిన విషయం తెలిసిందే. ఆ భూములలో ఉపాధి హామీ పథకం కింద పళ్ళ మొక్కలను నాటారు. వాటిని పరిశీలించి తగుసుచనాలను చేశారు. అంతకుముందు శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారివెంట విద్యుత్ ఏ ఈ ప్రభాకర్ రెడ్డి, ఏపిఓ మనోహర్, ఈ సి రామేశ్వర్ రెడ్డి, టీఏలు మోహన్, రత్నమ్మ, ఎఫ్ ఏ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీ చింతలముని నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు

- 26 నుండి ప్రారంభం
- ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- ఆలయ ధర్మకర్త పార్వతి

ఆస్పరి, ఆగస్ట్ 24 మనం న్యూస్: మండల పరిధిలోని తంగారడొన గ్రామంలో కొలిచే వారికి కొంగుబంగారగా వెలిసిన శ్రీశ్రీ చింతల ముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు ఈనెల 26వ తేదీ శనివారం నుండి 28వ తేదీ సోమవారం వరకు జరుగుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పార్వతి, సర్పంచు శంకరమ్మ, ఎంపీటీసీ నరసప్ప, గ్రామ పెద్దలు సీతారామరెడ్డి, వెంకన్న, మాజీ ఎంపి టిసి జయలక్ష్మి, తెలిపారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రావణమాసంలో శ్రీశ్రీ చింతల ముని, నల్లారెడ్డి స్వాములు గురువు శిశువులు బంధానికి ప్రత్యేకంగా ఈ దశమి ఉత్సవాలు జరుగుతాయిన్నారు. దశమి ఉత్సవాలు సందర్భంగా శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాముల ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. దశమి ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. 26న శనివారం శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాముల ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురువు శిష్యులైన శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వాములను ప్రత్యేక పూల మాలలతో అలంకరించి రాత్రి ఆలయ ధర్మకర్త పార్వతి ఇంటి నుండి స్వామివారి ఆభరణాలను మేళతాళాలతో భజన భజంత్రీలతో ఆలయానికి తీసుకువచ్చి చింతలముని అశ్వాన్ని ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరిస్తారు.27న ఆదివారం తెల్లవారుజామున కుంకుమార్చన, పంచామతాభిషేకం, ఆకుపూజ వంటి ప్రత్యేక పూజలు ఆలయ పురోహితులు నిర్వహిస్తారు. శ్రీ చింతల మునిస్వామి ఆలయం నుండి స్వామివారి అశ్వ వాహనాన్ని పల్లకిని గ్రామ పూర్వవీదల గుండా ఊరేగిస్తూ నల్లారెడ్డి స్వామి వారి ఆలయానికి చేరు కొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం తిరుగు ఊరేగింపులో స్వామివారి అశ్వానికి భక్తులు పండ్లు మిఠాయిలు తినిపిస్తారు.అశ్వం పండ్లు, మిఠాయిలు తింటే భక్తులు కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం 28న సోమవారంహొ శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాముల ఆలయంలో స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.చివరి రోజు ప్రతి ఏడాది లాగానే రాక్షసులకు పశువుల బలిదానం సమర్పిస్తారు.మూడు రోజులు పాటు జరిగే దశమి ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా అన్నదానం నీటి సౌకర్యం కల్పిస్తారు.ఈ ఉత్స వాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏస్ఐ వరప్ర సాద్ ఆధ్వర్యంలో బందోబస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామివారి జీవి త చరిత్ర: మహబూబ్నగర్ మహబూబ్ నగర్ జిల్లా గద్వాల తాలూకా ముని చక్రవర్తి పల్లెలో మాల కేశవ దాస్ తోట లక్ష్మీదేవి దంపతులకు సప్త రుషుల వరప్రసాదముగా చింతలమునిస్వామి జన్మించారు. అక్కడ తిమ్మప్ప స్వామి గ్రామస్తులతో ప్రజలారా పడమర దిశలో చింత చెట్టు కింద జన్మించిన బాలుడుని తిమ్మప్ప రథోత్సవంపై పండబెట్టి రథోత్సవాన్ని నిర్వహించమని అక్కడ స్థల పురాణం చెబుతోంది ప్రజలు ఆయన చెప్పినట్లు చేశారు. రుషుల ఆజ్ఞ మేరకు మునిస్వామి తన 12వ ఏట స్వగ్రామం మందకళ్ళు వదిలి ఆస్పరి మండల పరిధిలోని తంగారడొన మజార గ్రామమైన తురువగల్లు గ్రామంలో అచ్చమ్మ.పెద్ద ఓబుల్ రెడ్డి ఇంట్లో దాదాపు 12 సంవత్సరాలు పశువుల కాపరిగా పనిచే శారు. ఆ దంపతులు ముని స్వామిని సాక్షాత్తు దైవ స్వరూపుడు అని గ్రహించారు. వారి కుమారుడు నల్లారెడ్డి మునిస్వామి వెంట వెళ్ళిపోయాడు ఇలా గురుశిష్యులు గోనెగండ్ల, కలపర్తి, దొడగొండ, తోగలగల్లు, ఆదోని, దొడ్డ నగేరీ, తదితర ప్రాంతాల్లో భక్తులకు మహిమలు చూపారు చివరికి తంగారడొన గ్రామంలో జీవసమాధి అయ్యి భక్తుల నిరజనాలను అందు కుంటున్నారు. అప్పటినుండి ఈ గురు శిష్యుల దశమి ఉత్సవాలు ప్రతి ఏటా ఘనంగా జరుపుకుంటారు.

నైపుణ్యం పెంపొందించుకునేందుకు వాలీబాల్ పోటీల నిర్వహణ

- జాతీయ క్రీడా దినోత్సవ సంబరాలు

కర్నూలు, ఆగస్టు 24 మనం న్యూస్: జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా అంతర్ పాఠశాలల వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బీరం ఆంజనేయులు పోటీలను లాంచనంగా ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. ఇండియన్ పోలీస్ వాలీబాల్ ఆటగాడు జాఫర్ విషయం క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడా సంఘ ప్రతినిధులు వెంకటేశ్వర్లు ,సుధీర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

చెంచుల అభివృద్ధికి సమగ్ర సర్వే

నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 24 మనం న్యూస్: నంద్యాల కల్లెక్టరేట్లోని వైఎస్ఆర్ సెంటినరీ హాలు నందు ఐ.టి.డి.ఏ. శ్రీశైలం పరిధిలో నంద్యాల జిల్లాలలోని చెంచు గిరిజన గూడెంలలో చెంచు గిరిజనుల మౌలిక వసతుల సర్వేపై నంద్యాల జిల్లాలలోని ఐ.టి.డి.ఏ. శ్రీశైలం పరిధిలోని మొత్తం 14 మండలాల ఎంపీడీవోలు మరియు సచివాలయ సిబ్బంది వెల్ఫేర్అసిస్టెంట్‌లతో సమీక్షా సమావేశము నిర్వహించారు.ఈ సందర్భంగా డాబి.రవీంద్ర రెడ్డి ప్రాజెక్ట్ అధికారి ఐ.టి. డి. ఏ.(పి.టి.జి.చెంచు) శ్రీశైలం వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా చెంచు గిరిజన గూడెంలలో మౌలిక వసతులపై ఒక రోజు శిక్షణ సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే త్వరితగతంగా ఆగస్టు నెల చివరి నాటికీ పూర్తి చేయాలని వారికి సూచించారు.ఈ సమావేశములో ఎ.సురేష్ కుమార్ సహాయ ప్రాజెక్ట్ అధికారి(జనరల్) నాయక్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు

- నీలి షికారిల సమస్యలు పరిష్కరిస్తాం
- తెదేపా నేత టి.జి భరత్

కర్నూలు, ఆగస్టు 24. మనం న్యూస్: కర్నూలు నగరంలో ఉన్న నీలి షికారిల సమస్యలను తెలుగుదేశం ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జీ టిజి భరత్ అన్నారు. నగరంలోని 13 వ వార్డు బంగారుపేటలో ఆయన భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికి తిరిగి పర్యటించారు. ప్రజలకు తెదెపా మొదటి విడత మేనిఫెస్టోను వివరించారు. కెసి కెనాల్ దగ్గర రోడ్డు విస్తరణ పేరుతో ప్రత్యామ్నాయం చూపించకుండా ఇల్లు కూల్చివేయడం మంచిది కాదన్నారు. తమ తండ్రి టిజి వెంకటేష్ అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని ఇప్పుడు పాలకులు ఏదైనా అనుకుంటే వెనకా ముందు ఆలోచించకుండా చేస్తున్నారన్నారు. ఇక్కడ ఉన్న మౌలిక సదుపాయాలు తాను గెలిచిన వెంటనే తీరుస్తానని, నీలి షికారిలను ఎస్టీల్లో చేర్చే విషయంపై టిడిపి ప్రభుత్వం వచ్చాక చేస్తామన్నారు. ఇక మహిళలు, యువతతో పాటు అందరికీ మేలు జరగాలంటే చంద్ర బాబు నాయుడు అధికారంలోకి రావాలన్నారు. టిడిపి ప్రభుత్వం వస్తే ప్రజలకు సంక్షేమంతో పాటు రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళుతుందన్నారు. కర్నూల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటానని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కర్నూల్లో వార్డుల్లో ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఏ వార్డుకు వె ళ్లినా పారిశుధ్య సమస్య వేధిస్తుందన్నారు. తనను గెలిపిస్తే ప్రజలకు సమ స్యలు లేకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీని వాస్ రెడ్డి, సురేష్, విఠల్ శెట్టి, పురుషోత్తం, మధు, శేఖర్, శివ, భాస్కర్, ఎల్లయ్య, సంజయ్, రేష్మ, రవి పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా 'నగర ప్రగతి'

- నగర మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే హఫీజ్
- వైయస్ఆర్ సిపి ప్రభుత్వంలోనే నగరాభివద్ధి
- 48వ వార్డులో రూ.1.46 కోట్ల అభివద్ధి పనుల శంకుస్థాపన

కర్నూలు, ఆగస్టు 24. మనం న్యూస్: నగరంలో చేపట్టిన పలు ప్రగతి పనులు ఇతర నగరాలు ఆదర్శవంతంగా తీసుకుంటున్నాయని నగర మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం 48వ వార్డులో రూ.1.46 కోట్లతో సిసి రోడ్డు, డ్రైనేజీ కాలువలు, బి.టి. రోడ్డు విస్తరణ పనులకు మేయర్, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర నలుమూలల అభివద్ధి పనులు చేస్తున్నామని, రాజకీయలతీతంగా వారులకు నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఒకవైపు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూనే, మరోవైపు మహానగరాలకే పరిమితమైన పలు ఆకర్షనీయమైన పనులు నగరంలో చేపట్టినట్లు తెలిపారు. నగర వాసుల దశాబ్దాల నీటి సమస్యను దాదాపు పరిష్కారం అయిందన్నారు. ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ వైయస్ ఆర్ సిపి ప్రభుత్వంలోనే నగరం ఎన్నడూ లేనంత అభివద్ధి చెందిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఏర్పడిన అనేక సమస్యలకు ప్రస్తుతం మోక్షం లభించిందన్నారు. కార్పొరేటర్లు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తుంటే ప్రజల్లో మంచి స్పందన లభిస్తోందన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమ నిధులతో ఆయా సచివాలయాల పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మల్లికా బేగం, విక్రమసింహా రెడ్డి, షాషావలి, కో ఆప్షన్ మెంబర్ నయీం పాషా, ఎస్.ఈ. డి.వేణుగోపాల్, ఎం. ఈ. షాకీర్, డిఈఈ నరేష్, ఏ.ఈ. ప్రవీణ్, వైయస్ఆర్ సిపి నాయకులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

కర్నూలు, ఆగస్టు 24. మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19న విజయవాడలో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి ఫోటో కాంపిటీషన్-2023 పోటీల్లో 'కాకి జాతులు వేరైనా ఆకలి వాటిని కలిపి'న చిత్రంతో జాతీయ సాయి అవార్డు అందుకున్న సాక్షి దినపత్రిక ఫోటో గ్రాఫర్ వడ్డే శ్రీనివాసులును గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ బి. వై. రామయ్య, ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, కార్పొరేటర్లు కైప పద్మలత, విక్రమసింహా రెడ్డి, శ్రీనివాసరావు (వాసు) సన్మానించారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం

ప్యాపిలి ఆగస్టు 24, మనం న్యూస్: ప్యాపిలి వైద్యాధికారి డాక్టర్. నితీష్ మండలంలోని పిఆర్ పల్లి గ్రామములో గురువారం ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం నిర్వహించి 44 మందికి జనరల్ ఓ పి, దీర్ఘ కాళిక వ్యాదులు కలిగిన వారికి, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు బీ పి, సుగర్, హెమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించి చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. గ్రామంలోని అంగన్వాడీ, పాఠశాలలను సందర్శించి సీజినల్ వ్యాదులు మలేరియా, డెంగీ, టైఫాయిడ్,క్షయ, లెప్రసీ మరియు అనిమీయా పైన అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో ఎంఎల్ఎచ్‌పి ఈశ్వరి, ఏఎన్ఎం ఓబుళమ్మ, ఆశాలు,104 సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నరసింహులు

కర్నూలు, ఆగస్టు 24. మనం న్యూస్: కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా పెద్దకడబూరు మండల కేంద్ర కాంగ్రెస్ నాయకుడు కురువ నరసింహులుని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు గారి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం. సుధాకర్ బాబు నియమించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కురువ నరసింహులుకి సుధాకర్ బాబు పార్టీ కండువా వేసి ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం నరసింహులు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో నాకు పదవి ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజుకి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం సుధాకర్ బాబుకి, మంత్రాలయం ఇన్చార్జి కే బాబురావుకి కతజ్ఞతలు తెలియ జేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తామని జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కషిచేసి రాబోవు ఎన్నికలలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం ఇంచార్జ్ కె బాబురావు, ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు యం నాగమధు యాదవ్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్‌సి హెచ్ బజారన్న మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ మహిళా కాంగ్రెస్ సిటీ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల డిసిసి కార్యదర్శి లాజరస్ కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం పెద్దకడబూరు కాంగ్రెస్ నాయకులు నాగరాజు, బొగ్గుల పరమేష్, తిక్కయ్య, జోసెఫ్ మొదలగు వారు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి

- మాత శిశు మరణాలు సంభవించకూడదు
- వంద శాతం విద్యార్థులు పాఠశాల కళాశాలల్లో తిరిగి చేర్పించాలి
- ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి లబ్ధిదారులను గుర్తించండి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి

కర్నూలు, ఆగస్టు 24. మనం న్యూస్: గురువారం రా ష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లా కలె క్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగే విధంగా చర్య లు తీసుకోవాలని, మాత, శిశు మరణాలు సంభవించ కూడదు బయట ఉన్న విద్యార్థులను వంద శాతం పాఠశాల, కళాశాలకు మళ్లీ వచ్చి చేరా లని ఆ విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించినారు. ఈ సం దర్భంగా జిల్లా

కలెక్టర్ డాక్టర్ జి సజన మాట్లాడుతూ జిల్లాలో బడి బ యట ఉన్న విద్యార్థులను వెంటనే తిరిగి పాఠశాలలో మరియు కళా శాలలో చెర్పించే చర్యలు చేపట్టము కొరకు జిల్లాలో చాలా చర్యలు చేప ట్టటము జరిగింది అని ఓపెన్ స్కూలు కు వెళ్లే విధంగా చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం సమాచారం ముంద స్తుగా గ్రామాలలో తెలియపరచాలని ఆ ప్రోగ్రాంలో బాల్యవివాహాలు, చి న్న వయస్సులోనే గర్భం దాల్చడం మంచిది కాదని ప్రజలను ఉద్దేశించి మాట్లాడాలని తెలిపారు. ముప్పై సంత్సరాల పైన ఉన్న అందరికీ ఆరో గ్య పరీక్షలు చేసి బి.పి. షుగర్ వ్యాధులు నియంత్రణలో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. హైరిస్క్‌గర్భిణీ స్త్రీలను ముందస్తుగా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ప్రసవాలు జరిగే లాగా చర్యలు తీసుకో వాలని, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలు వినియోగించు కొవాలని, ఆసు పత్రిలో సిబ్బంది, అవసరమైన ఏర్పాట్లు ఉండాలని, రక్తహీనతతో ఎవ రూ ఉండ కూడదు అని అవసరమైన వారికి రక్తం ఎక్కించే చర్యలు తీ సుకోవాలని తెలిపారు. అమ్మాయిలు, చిన్న వయస్సు పిల్లలకి రక్త హీ నత ఉండరాదని వారికి కావలసిన ఆహార పదార్థాలు మరియు సంబం ధిత మందులు కూడా ఇచ్చి కావలసిన సమాచారాన్ని, సేవలు అందిం చాలని కోరారు. గౌరవ ముఖ్యమంత్రి ఈనెల 30వ తారీఖున అన్ని జి ల్లాల జగనన్న కాలనీలను ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల గహాలకు కరెంటు, పెయింటింగ్, ఇంకుడు గుంతలు, రోడ్లు మొదలగు ఏర్పాట్లలతో 100% పూర్తయి ఉండాలని ఈ గహాలను మొదట పం చాయతీ, వార్డు, సెక్రటరీలు తనిఖీ చేయాలని, తర్వాత 20 శాతం గహా లు ఎంపీడీవోల ద్వారా మరియు 10% మున్సిపల్ కమిషనర్లులేదా జోన ల్ అధికారుల ద్వారా తనిఖీ చేయబడాలని, ప్రతి లేఅవుట్‌కు స్వాగత ద్వారము(వెల్కమ్‌ఆర్చ్) ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వ నిర్దేశితమార్గ సూత్రాలకు అనుగుణంగా స్వాగత ద్వారాలు నిర్మించాలని ఆదేశించినా రు. నాడు - నేడు పనులు త్వరగా పూర్తి చేయాలని, వాలంటీర్లు ఖాళీ లు పూరించటానికి మున్సిపల్ కమిషనర్, జిల్లా పరిషత్ సి ఈ ఓలు చ ర్యలు తీసుకోవాలని, సిటిజెన్ సెంటర్‌లు పని చేయించాలని, వైయస్సా ర్ బీమా పొందడానికి లబ్ధిదారులకు కావలసిన సర్టిఫికెట్లు వెంటనే ఏ ర్పాటు చేసి వారికి బీమా వర్తించే విధంగా చేయాలని కోరారు. ప్రధా నమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సెప్టెంబర్ 17న ప్రారంభిస్తున్నా రు. అందుకుగాను 18 రకాల కళాకారులు అనగా బంగారు పని చేసే వారు, కుమ్మరి పని, బోట్లు తయారు చేసేవారు, టైలర్లు మొదలగు కళా కారులను ఈ పథకం కింద తీసుకురావాలని, 18 సంవత్సరాలు నిండి న వారు ఈ విశ్వకర్మ యోజనలబ్ధి పొందవచ్చు అని ఇందులో వీరికి లో న్ సదుపాయము కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇవ్వడం జరుగుతుందని కా వున లబ్ధిదారులను వెంటనే గుర్తించి జిల్లా కమిటీ ద్వారా జిల్లా కలెక్టర్ చైర్మన్, జీఎం ఇండస్ట్రీస్ కన్వీనర్‌గా) లబ్ధిదారులను గుర్తించాలని చీఫ్ సెక్రటరీ జిల్లా కలెక్టర్లను ఆదేశించినారు. ఈ సమావేశానికి జాయింట్ క లెక్టర్ నారపరెడ్డి మౌర్య ,సి.పి.ఓ,డి.ఎంహెచ్.ఓ,ఎస్.ఈ పిఆర్, హౌసింగ్ పీ.డీ,డి.పి. ఓ,పీడిడి.ఆర్.డిఎ, జెడ్.పి.సి. ఈ.ఓ,యస్. ఈ ట్రాన్స్‌కో, పి. ఓ యస్.యస్.ఏ, డి.ఈ.ఓ,ఐ.సి.డి.యస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో మున్సిపల్ చైర్మన్

- దాసి సుధాకర్ రెడ్డి పర్యటన

నందికొట్కూరు టౌన్, అగస్టు 24 (మనం న్యూస్): నందికొట్కూ రు మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న కాలనీ లే అవుట్ -1 లో పర్య టించిన మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కమీషనర్ పి.కిషోర్ లు గురువారం జగనన్న కాలనీలో పర్యటించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్ర తిష్టాత్మకంగా జగనన్న కాలనీలను నిర్మిస్తున్న నేపథ్యంలో లబ్ధిదారు లకు ఎలాంటి కొరతలు లేకుండా తగిన వనరులను ఏర్పాటు చేస్తూ. .ఇళ్ళ నిర్మాణాలు చేసుకునేలా హౌసింగ్ అధికారులు సహకరించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి , కమీషనర్ పి.కిషోర్ జగనన్న కాలనీ లే అవుట్ -1 లో జరుగుతున్న రోడ్డు, పైప్ లైన్ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు అబ్దుల్ రవూఫ్, లాలు ప్రసాద్, వైసిపి నాయకులు డి.రమష్, కిర ణ్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి

- జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావ్

ప్యాపిలి, ఆగస్టు 24, మనం న్యూస్ : మండల పరిధిలోని గార్ల దిన్నె గ్రామంలో గురువారం నాడు 2023 ఖరీఫ్ - సీజన్ సంబం ధించి ఈ క్రాప్ బుకింగ్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు పంట పొలాలను పరిశీ లించారు. వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన ప్రతిపం టలు రైతులు అందరూ తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ (పంట నమో దు) చేయించుకోవాలని అన్నారు. ప్రకతి వైపరిత్యాల కారణంగా పం టనష్టం జరిగితే పంట బీమా వాటికి పరిహారం మరియు వివిధ పథ కాలకు పంట నమోదు ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటుం దని తెలిపారు. మొక్కజొన్న, వరి పంటల్లో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని సందర్శించి. రైతులు ఏపంట వేసుకుంటే ఆ పంటనే న మోదు చేయాలని ఆర్బికే సిబ్బందికి సూచించారు. అనంతరం మాధ వరం ఆర్బికేను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయా ధికారి రాజేష్,టెక్నికల్ ఏఓ అయూబ్, ఆర్బికే సిబ్బంది గ్రామరైతులు పాల్గొన్నారు

రైతు భరోసా కేంద్రాల్లో ఫర్టిలైజర్ మందులను అందుబాటులో ఉంచండి

గోనెగండ్ల,ఆగస్టు 24. (మనం న్యూస్): గురువారం రోజు గోనె గండ్ల మండలంలోని బి. అగ్రహారం, బైలుప్పల మరియు గంజిహళ్లి రైతు భరోసా కేంద్రాలను గోనెగండ్ల మండల వ్యవసాయ అధికారిని హేమలత మరియు ఎమ్మిగనూరు ఏడిఏ ఎస్ ఎం డి ఖాద్రిలు సంద ర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 15 లోపల అన్ని పంటలు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని,ఈ క్రాప్ బుకింగ్ చేసు కున్న రైతులకు పంట నష్ట పరిహారం మరియు సున్నా వడ్డీ వంటి పథకాలు వర్తిస్తాయని తెలిపారు. రైతులు తప్పని సరిగా పంట నమో దు చేసుకోవాలని తెలిపారు.అలాగే ప్రతి రైతు భరోసా కేంద్రములలో రైతులకు అవసరమైన ఫర్టిలైజర్ మందులు అందుబాటులో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతు లు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయంలో శాస్త్రవేత్తల కృషి అభినందనీయం

ఓర్వకల్లు, ఆగస్టు 24, (మనం న్యూస్): చంద్రయాన్-3 ఉప గ్రహం విజయంలో భారత శాస్త్రవేత్తల కషి అభినందించదగ్గ విషయ మని ఓర్వకల్లు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం.రామచంద్రారెడ్డి, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు, ప్రకతి ప్రేమికుడు భాస్కర్ కొనియాడారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 విజయవంతంగా ల్యాండ్ చేసిన సం దర్భంగా గురువారం స్థానిక జడ్పీ హైస్కూల్ ఆవరణంలో 100 మొక్క లు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఆ దునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని శాస్త్రవేత్తలుగా ఎదగా లన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నా టి సంరక్షించాలన్నారు. పచ్చని చెట్లు విస్తరించినప్పుడే ప్రకతిలోని స మస్త జీవరాసులు సంతోషంగా జీవిస్తాయని, వర్షాలు సమద్ధిగా కురిసి మానవాళికి పాడిపంటలు, ఆక్సిజన్ లభిస్తాయని చెప్పారు. చంద్ర యాన్-3 విజయాన్ని పురస్కరించుకొని తమ పాఠశాలలో 100 మొ క్కలు నాటడం సంతోషంగా ఉందని పకతి ప్రేమికుడు భాస్కర్ అన్నా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, వి ద్యార్థులు పాల్గొన్నారు

లబ్ధిదారుల మనోగతాలు

కర్నూలు, ఆగస్టు 24.మనం న్యూస్: పేద ప్రజల సంక్షేమం కోసం కషి చేస్తున్న నాయకుడు మా అన్న జగనన్న నా పేరు పుష్పావతి, వికాస్ పొదుపు గ్రూప్ సభ్యురా లును నేను జగనన్న తోడు పథకానికి గతం లో అర్హత ఉండి కూడా లబ్ధి పొందలేకపో యాను, సచివాలయంలో విచారించగా సాం కేతిక లోపం వలన రాలేదన్నారు నేను ఆ సమయంలో కాస్త నిరుత్సాహ పడ్డాను, కానీ ఈరోజు మా అన్న జగనన్న నాలాంటి నిరుపేదలు అర్హులై సంక్షేమ పథకాలు లబ్ధి పొందకుండా ఉండకూడదనే ఉద్దేశంతో మరల కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నా ఖాతా నందు డబ్బులు జమ చేశారని, నాకు టైలర్ షాప్ ఉంది అందులో కావలసిన మెటీరియల్ కొనుగోలు చేసి మరింత అభివద్ధి చేసుకుంటాను, ఇలా పేద ప్రజల సంక్షేమం కోసం కషి చేస్తున్న నాయకుడు మా అన్న జగనన్నకు శత కోటి వందనాలు అం టున్నారు పుష్పావతి.

- పుష్పావతి, కర్నూలు మండలం, మాసమసిదు గ్రామం

జీవితాంతం రుణపడి ఉంటాం :

మాది మధ్య తరగతి కుటుంబం, నేను నా భర్త తోపుడు బండిలో చికెన్ ప కోడా తయారు చేసి అమ్ముతుంటం, వచ్చే ఆదాయం సరిపోయేది కాదు. ఆసరా పథకం ద్వారా నాకు డబ్బులం దుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఆసరా పథకం ద్వారా మాకు వచ్చిన డబ్బు తో చిన్నపాటి టెల్ నడపాలనుకుంటున్నాము. ఇలా సహాయం చేసిన మా అన్న జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం అని అంటున్నారు మహేశ్వరి.

- మహేశ్వరి, బుధవార పేట, కర్నూలు నగరం

మాకు జీవనోపాధి చూపిన అన్న జగనన్న :

నాకు ఇద్దరు పిల్లలు నేను జగనన్న తోడు పథకం కొరకు దరఖాస్తు చేసుకున్నాను కానీ నాకు రాలేదు. నాకు ఎందుకు రాలేదని మా గ్రామ వాలంటీర్ ని అడిగాను సాంకేతిక కారణం వల్ల రాలేదని చెప్పారు కానీ ఇప్పుడు సచివా లయ సిబ్బంది పిలిచి ఆరోజు ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి పొందని వారికి మరో అవకాశమిస్తూ లబ్ధి కల్పిస్తున్నారని వాలంటీర్ తెలియజేసినందుకు సంతోషంగా ఉంది ఇప్పుడు ఈ పథకం ద్వారా వచ్చే డబ్బుతో కుట్టుమిషన్ లను కొనుగోలు చేసి టైలరింగ్ సెంటర్ పెట్టాలని అనుకుంటున్నానని అంటున్నారు షేక్ సుభాన్ . మాకు జీవనోపాధి చూపిన అన్న జగనన్న కు మేము ఎప్పుడూ రుణపడి ఉంటాం.

- షేక్ సుభాన్, మామిదాలపాడు గ్రామం, కర్నూలు మండలం

అర్హత ఉన్న నిరపేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న అన్న మా జగనన్న :

నా భర్త వేణుగోపాల ఆచారి ఆటో డ్రైవర్‌గా పని చేసేవాడు, వచ్చే ఆదా యంతో ఇళ్లు గడవడం చాలా కష్టంగా ఉండేది, నేను జగనన్న చేదోడు పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్నాను అర్హత ఉన్నా కూడా లబ్ధి చేకూరలేదు నాకు ఎందుకు రాలేదని మా గ్రామ వాలంటీర్ ను అడగగా మీ బ్యాంకు ఖాతాకు ఆధార్ లింకు కాలేదని అందుకొరకు రాలేదన్నారు కానీ ఇప్పుడు ఆధార్ లింక్ చేయించుకున్న తర్వాత నేను ఈ పథకానికి అర్హత పొంది ఈరోజు నాకు లబ్ధి చేకూరింది, ఎప్పుడూ చూడని విధంగా అర్హత ఉన్న నిరపేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న అన్న మా జగనన్న అని అంటున్నారు వడ్ల మహేశ్వరి.

- వడ్ల మహేశ్వరి, ఎన్టీఆర్ కాలనీ, కర్నూలు నగరం

బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఆదోని ఆగస్టు 25 మనం న్యూస్: బసాపురం ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణంలో కాంట్రాక్టర్, అధికారులు అక్రమాలకు పాల్పడగా సైడ్ సీలింగ్ కుంగి పోవడంతో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి,సిపిఐ పట్టణ,మండల కార్యదర్శి లు సుదర్శన్, కల్లుబావి రాజు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబి.నాగరాజు, పట్టణ కార్యదర్శి వెంకన్న, సహాయ కార్యదర్శి విజయ్, విద్యార్థి సంఘం నాయకులు దబీర్,దస్తగిరి,పుష్పరాజులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అజయ్ బాబు, లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు శాశ్వతంగా త్రాగునీటి సమస్య తలెత్తకుం డా ఉండాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించే 104 బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, మరమ్మత్తులు చేపట్టేందుకు అధిక నిధులు కేటాయించిన అధికారులు, కాంట్రాక్టర్ తో చేతులు కలిపి నాసిరకమైన పనులు చేపట్టగా సైడ్ సీలింగు కుంగిపో యిందని ఆగ్రహ వ్యక్తం చేశారు.ఎస్ఎస్ ట్యాంక్ అధ్వానంగా మారిందని నిర్వాహణ లోపాలు అడుగడుగునా దర్శనమిస్తున్న పాలకులు, అధికా రులు ఎందుకు మౌనం పాటిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 25 నుంచి 30 కోట్ల వ్యాయామంతో వందకు పైగా ఎకరాలలో చెరువు నిర్మించారని, అధికా రులు నిర్లక్ష్యంతో అనేక చోట్ల సైడ్ సీలింగ్కు బీట్లు ఏర్పడి కుంగిపోయిన సంఘటనలు కనిపిస్తున్నాయన్నారు. సైడ్ సీలింగ్ సిమెంటు పలకల లోపల బాగాన పది మీటర్ల లోతుకు మట్టి కూరుకుపోయిందని, దాదాపు 500 మీటర్ల కట్ట లోపలి బాగాన దెబ్బతి న్నదని, మరమ్మతులకు కోట్లు వెచ్చించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొం దన్నారు. ఇంత భారీ నష్టం జరుగుతున్న పురపాలక అధికారులు గుర్తించ కపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాల క్రితం చెరువు కట్ట లోపల సిమెంట్ పలకలు జారిపో వడంతో రంధ్రాలు బయటపడుతూ వచ్చాయన్నారు.

ఇటువంటి పరిసి తులు దర్శనమిస్తున్న పాలకులు అధికారులు చూస్తూ పోయారే తప్ప పరిష్కరించే దిశలో కషి చేసిన దాఖలాలు లేవన్నారు. 2019,2020 మధ్య కాలంలో కట్ట దెబ్బతి నడంతో 20 నుంచి 25 లక్షల ఖర్చు చేసి చెరువ,కట్టుకు మరమ్మతులు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కోటి 80 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించి మూడేళ్ల తర్వాత వినియోగంలోకి తీసుకొచ్చిన విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. ప్రస్తుతం చెరువు నిర్మా ణంలో నాణ్యత లేదని, ప్రభుత్వాధికారుల స్పందించి కాంట్రాక్టర్ అధికా రులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న మరమ్మతుల నిర్మాణం ఎన్ని నెలలు పడతాయో తెలియలేదని ప్రజలు ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా పోరాటాలు చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు.

దళారులు ఏజెంట్ల మోసపూరిత మాటలు నమ్మవద్దు

- ఎస్సై అభ్యర్థులకు కర్నూలు రేంజ్ డిఐజి ఎస్ సెంథిల్ కుమార్
- జిల్లా ఎస్పీ జి. కష్ణకాంత్

కర్నూలు, ఆగస్టు 24. మనం న్యూస్: రాయలసీమ రేంజ్ పరిధిలో ఎస్సై ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించి దేహదారు ఢ్య పీఎంట్ పిఈటి పరీక్షలకు వెళ్తున్న అభ్యర్థులకు ఉద్యోగాలకు ఎంపికయ్యేలా చూస్తామంటూ మభ్య పెట్టే దళారుల మాటలు నమ్మవద్దని కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్, జిల్లా ఎస్పీ జి. కష్ణకాంత్ గురువారం సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. అధునాతన టెక్నాలజీ ఉపయోగించి పరీక్షలు నిర్వహి స్తున్నందున పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత ఉంటుంద ని పేర్కొన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, డ బ్బులు ఇచ్చి నష్టపోవద్దని తెలిపారు. ఎలాంటి అవకవతలు జరగకుండా దేహదారుఢ్య పరీక్షలు సాంకేతికత మరియు సిసి కె మెరాల నిఘాలో ఉంటాయని అన్నారు.పోలీసు నియామక ప్రక్రి య పోలీసు అధికారుల సమక్షంలో పారదర్శకంగా , నిష్పక్ష పాతంగా జరుగుతుందని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యో గాలు వస్తాయని, అందువల్ల అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అభ్య ర్థులకు తెలిపారు. దళారుల గురించి తెలిస్తే డయల్ 100 కు గా ని, దగ్గర్లోని పోలీసుస్టేషన్‌లో గాని సమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సంధర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి , కర్నూలు జిల్లా ఎస్పీ తెలిపారు.

చంద్రయాన్ -3 ల్యాండింగ్ చారిత్రాత్మకం

మంత్రాలయం, ఆగస్టు 24, మనం న్యూస్ : చంద్రయాన్ -3 ల్యాండింగ్ చారిత్రాత్మక విజయం అని ఏపీయూడబ్ల్యూజే జి ల్లా ఉపాధ్యక్షులు చాంద్ భాషా,సహాయ కార్యదర్శి బి హనుమే ష్, తాలుకా గౌరవ అధ్యక్షులు వీరశేఖర్ శెట్టి, మాజీ ప్రధాన కా ర్యదర్శి జయరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ హుసేని, కోశాధికారి సాబువలి అన్నారు. గురువారం మండల కేంద్రమైన మంత్రాల యంలోని రాఘసుధా వసతి గహంలో ఏర్పాటు చేసిన ఏపీయూ డబ్ల్యూజే ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇస్రో శాస్త్రవేత్తలు కషితో చంద్రుడిపై చంద్రయాన్ - 3,విక్రమ్ ల్యాండింగ్ నేడు యావత్ ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుందని కొనియాడారు. మ నదేశ కీర్తి నేల నుంచి నింగి ఎగసి అక్కడ మన జాతీయ జెండా రెపరెప లాడుతుందంటే అది భారతీయుల ఘనతకు నిలువెత్తు నిదర్శనమన్నారు. అనంతరం పాత్రికేయులు కేకును కట్ చేసి తియ్యని వేడుకలు జరుపుకుంటూ, ఆనంద కేళీలతో సంబరాలు అంబరానంటాయి. కార్యక్రమంలో తాలూకా ఉపాధ్యక్షులు శ్రీరా ములు, కోసిగి గౌరవ అధ్యక్షులు గడ్డం ఈరన్న, ప్రధాన కార్యద ర్శి ప్రదీప్, సహాయ కార్యదర్శి రాజేష్, కౌతాళం మండల గౌరవ అధ్యక్షులు మహ్మద్, అధ్యక్షులు విజయ్ కుమార్, మంత్రాల యం మండల గౌరవ అధ్యక్షులు, రానోజి రావు, అధ్యక్షులు భీ మరాయ్, కోశాధికారి మహ్మద్ రఫీ, రామస్వామి,కంతం నర సింహ, సభ్యులు (సాఫర్) వెంకటేష్,ఎనుముల ఈరన్న, మై బూబ్. వీరేష్, బాబురావు, దివాకర్, తిమ్మారెడ్డి, రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

చెస్ వరల్డ్ కప్ విజేతగా కార్ల్సన్..

- ఫైనల్లో ప్రజ్ఞానంద ఓటమి

బాకు: ఫిడే చెస్ ప్రపంచకప్ ఛాంపియన్గా ప్రపంచ నంబర్వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్సన్ అవతరించాడు. భారత యువ ఆటగాడు ప్రజ్ఞానంద చివర్లో ఒత్తిడికి గురి కావడంతో విజేతగా నిలవలేకపోయాడు. టై బ్రేక్కు వెళ్లిన ఫైనల్లో కార్ల్సన్ దూకుడు ప్రదర్శించాడు. తొలి రెండు మొదటి మ్యాచ్లోనే విజయం సాధించిన కార్ల్సన్ .. రెండో మ్యాచ్లోనూ ప్రజ్ఞానందకు అవకాశం ఇవ్వలేదు. దీంతో డ్రాకు ఇద్దరూ అంగీకరిం చారు. ప్రపంచ ఛాంపియన్గా అవతరిద్దామని భావించిన ప్రజ్ఞానంద రన్నరప్గా వెనుదిరగాల్సి వచ్చింది. విజేతగా నిలిచిన కార్ల్సన్ రూ. 91 లక్షలు, రన్నరప్ ప్రజ్ఞా నంద రూ. 66 లక్షల ప్రైజ్మనీని సొంతం చేసుకుంటారు. కార్ల్సన్కిదే తొలి వరల్ కప్ కావడం విశేషం.

తొలి రౌండ్లో కార్ల్సన్ ముందంజ

చెస్ ప్రపంచకప్ ఫైనల్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. నంబర్వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్సన్ ముందడుగు వేశాడు. టై బ్రేక్ తొలి రౌండ్ మొదటి మ్యాచ్లో ప్రజ్ఞా నందపై విజయం సాధించాడు. చివరి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్లో ప్రజ్ఞానంద వెనుకబడ్డాడు. తొలుత తెల్లపావులతో ఆడిన ప్రజ్ఞానంద ఆరంభంలో కార్ల్సన్ను ఒత్తిడికి గురి చేశాడు. అయితే, సమయం ముగిసే కొద్దీ కార్ల్సన్ తన సీనియారిటీని ఉపయోగించుకుని రేసులోకి వచ్చాడు. దీంతో ఇదే రౌండ్లో రెండో మ్యాచ్లో విజయం సాధించి ప్రజ్ఞానంద పుంజుకోవాల్సిన అవసరం ఉంది. ఇందులో గెలిస్తేనే ప్రజ్ఞానంద రెండో రౌండ్కు వెళ్తాడు. ఇది డ్రాగా ముగిసినా కార్ల్సన్ ఛాంపియన్గా అవతరిస్తాడు. ఇప్పుడు రెండో గేమ్లో కార్ల్సన్ తెల్లపావులు.. ప్రజ్ఞానంద నల్లపావులతో బరిలోకి దిగుతారు.

కార్ల్సన్

గంభీర్ గోల్డెన్ డక్..

- మాస్టర్స్ టీ10లో మాజీ ఓపెనర్ పేలవ ప్రదర్శన

భారత ఆటగాళ్లపై మాటల తూటాలు పేల్చే మాజీ ఓపెనర్ గౌతం గంభీర్పై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కారణం ఏంటో తెలుసా..? అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికిన గౌతీ విదేశీ లీగ్స్లో చెత్త ప్రదర్శనతో విమర్శల పాలవుతున్నాడు. అమెరికాలో జరుగుతున్న మాస్టర్స్ టీ10 టోర్నమెంట్లో ఈ స్టార్ ఆటగాడు పేలవ ఫామ్తో నిరాశపరుస్తున్నాడు. న్యూ జెర్సీ ట్రిటాన్స్ జట్టు తరపున ఆడుతున్న గంభీర్ గోల్డెన్ డక్గా వెనుదిరిగాడు.

మొదట బ్యాటింగ్ చేసిన అట్లాంటా రైడర్స్ 10 ఓవర్లకు 102 రన్స్ కొట్టింది. భారీ లక్ష్య ఛేదనలో పేసర్ కమ్రుల్ ఇస్లాం రబ్బీ వేసిన మొదటి ఓవర్ మొదటి బంతికే గంభీర్ ఎల్బీగా ఔటయ్యాడు. ఈ టోర్నీలో మరోసారి సున్నాకే పెవిలియన్ చేరి ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యాడు. ఇప్పటి వరకూ ఆడిన ఐదు మ్యాచుల్లో అతడి అత్యధిక వ్యక్తిగత స్కోర్ 3 మాత్రమే. మూడు ఫార్మాట్ల నుంచి తప్పుకున్న గంభీర్ ఐపీఎల్ ఫ్రాంచైజీ లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్గా సేవలందిస్తున్నాడు. టీమిండియా గొప్ప ఓపెనర్లలో గంభీర్ ఒకడు. 2011లో భారత జట్టు వరల్ కప్ ట్రోఫీ అందుకోవడంలో అతడి పాత్ర ఎంతో ఉంది. 274 పరుగుల ఛేదనలో సచిన్, సెహ్వాగ్ ఔటయ్యాక గంభీర్ కోహ్లీతో కలిసి ఇన్నింగ్స్ నిర్మించాడు. ఆ తర్వాత కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ(91 నాటౌట్)తో జట్టును విజయంవైపు నడిపించాడు. ధాటిగా ఆడిన గౌతీ(97 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించాడు. అయితే.. బ్యాటింగ్ ఆర్డర్లో యువరాజ్ సింగ్ కంటే ముందొచ్చిన ధోనీ సంచలన ఆటతో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశారు. కులశేఖర బౌలింగ్లో సిక్స్ కొట్టి జట్టును గెలిపించాడు. దాంతో, 28 ఏళ్ల తర్వాత టీమిండియా మళ్లీ వరల్ కప్ ట్రోఫీని దక్కించుకుంది.

విరాట్ ఫిట్నెస్ అదుర్స్..

- యో-యో టెస్టు స్కోరు ఎంతంటే?

ఆసియా కప్ కోసం సిద్ధమవుతున్న టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ యో-యో టెస్టులోనూ పాస్ అయిపోయాడు. ఒకప్పుడు జట్టులోకి ఎంట్రీ ఇవ్వాలంటే యో-యో టెస్టులో బీసీసీఐ నిర్దేశించిన స్కోరును తప్పనిసరిగా సాధించాల్సిందే. కానీ, ప్రస్తుతం ఈ టెస్టును ప్రాధాన్యత ఇవ్వడంలేదు. ఈ టెస్టులు మరీ కఠినంగా ఉన్నాయనే విమర్శల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకొన్నారు. అయితే, ఫిట్నెస్ విషయంలో విరాట్ కోహ్లీ ఎంతో కఠినంగా ఉంటాడు. అందుకే మైదానంలో చిరుతలా కదులుతుంటాడని చెబుతుం టారు. తాజాగా తన యో-యో టెస్టు ఫలితాలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు. ఈ టెస్టులో తన స్కోరు 17.2గా వచ్చినట్లు విరాట్ పేర్కొన్నాడు. బీసీసీఐ కనీసం 16.5 పాయింట్లు రావాలని ఆటగాళ్లకు చెబుతోంది. మినీ టోర్నీ సన్నద్ధత కోసం ఇప్పటికే బెంగళూరులోని క్యాంప్నకు ఎంపికైన ఆటగాళ్లు చేరుకు న్నారు. ఐర్లాండ్తో టీ20 సిరీస్లో ఆడిన ఆటగాళ్లు మినహా మిగతా వారంతా జాతీయ క్రికెట్ అకాడమీకి వచ్చారు. వారూ శుక్రవారం నాటికి జట్టుతో కలుస్తారని బీసీసీఐ పేర్కొంది. ఈ శిబిరంలో కోచింగ్ సిబ్బందితోపాటు ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ అందుబాటులో ఉంటా రని తెలుస్తోంది. ఆగస్ట 30 నుంచి ఆసియా కప్ ప్రారం భం కానున్న సంగతి తెలిసిందే. సెప్టెంబర్2న టీమ్ ఇండియా తొలి మ్యాచ్లో పాకిస్థాన్తో తలపడనుంది. రోహిత్ నాయకత్వం లోని జట్టులోకి హైదరాబాదీ కుర్రా డు తిలక్ వర్మ వచ్చాడు. గాయాల కారణంగా ఆటకు దూరంగా ఉన్న కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్కు జట్టులో స్థానం దక్కింది. సంజూ శాంసన్ను స్టాండ్బై ప్లేయర్గా ఎంపిక చేయడం గమనార్హం.

భారత జట్టు ఇదే:

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, బుమ్రా, షమీ, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ



రామాయణం ప్రాజెక్టును వద్దనుకుంటున్న అలియా

ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రామాయణ కథను బాలీవుడ్ సినిమాగా రూపొందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నితిశ్ తివారి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ మూవీలో నటీనటుల గురించి వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే తాజాగా హీరోయిన్ అలియా ఈ సినిమా విషయంలో ఓ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నిర్మాతలు అల్లు అరవింద్, మధు మంతెనలు తాజా చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇందులో రాముడిగా రణ్బీర్ కపూర్ను, సీత పాత్రలో అలియా భట్లను ఎంపిక చేశారని బాలీవుడ్ మీడియాలో వార్తలు వచ్చాయి. నితిశ్ తివారి వీళ్లిద్దరికీ లుక్ టెస్ట్ కూడా నిర్వహించారట. అయితే ఇప్పుడీ బడా ప్రాజెక్ట్ నుంచి అలియా భట్ వైదొలగినట్లు సమాచారం. దీనికి ప్రధాన కారణం ఆమెకు డేట్స్ కుదరకపోవడమేనట. ప్రస్తుతం అలియా హాలీవుడ్ సినిమాల్లోనూ నటిస్తోంది. దీంతో రామాయణానికి నో చెప్పినట్లు టాక్ వినిపిస్తుంది. అయితే ఈ సినిమాను నటీనటులు అంగీకరించకపోవడంపై మరికొన్ని కారణాలు కూడా వినిపిస్తున్నాయి. రామా యణం ఆధారంగా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ఆదిపురుష్' ఫలితం దీనికి కారణమై ఉండొచ్చని కొందరు అనుకుంటున్నారు.

మనం సినిమా

manamcinema

డబ్బింగ్ స్టూడియోలో శృతిహాసన్..

టాలీవుడ్తోపాటు వరల్డ్ వైడ్గా ఉన్న మూవీ లవర్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్న పాన్ ఇండియా సినిమాల్లో ఒకటి సలార్ . పాన్ ఇండియా కమ్ గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రానికి కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నాడు. శృతిహాసన్ ఫీమేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. ఈ భామ తాజాగా సలార్ అప్డేట్ అందించింది. సలార్లో తన పాత్రకు డబ్బింగ్ మొదలు పెట్టింది. సలార్ పాత్రకు శృతిహాసన్ డబ్బింగ్ చెప్పుకుంటున్న స్టిల్ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫొటో నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. సలార్ రెండు పార్టులుగా వస్తుండగా.. ఇప్పటికే విడుదల చేసిన సలార్ టీజర్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. మాఫియా నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్ జోనర్లో రాబోతుండగా.. టీజర్లో డార్క్షేడ్స్ బ్యాక్డ్రాప్లో వచ్చే స్టన్నింగ్ విజువల్స్ మధ్య సలార్గా రెబల్ స్టార్ ప్రభాస్ ఎంట్రీ ఇస్తున్న సన్నివేశాలు గూస్బంప్స్ తెప్పిస్తున్నాయి. అంతర్జాతీయ మాఫియా చుట్టూ తిరిగే కథాంశంతో రాబోతున్న సలార్లో ఇంటర్నేషనల్ యాక్టర్ ఇందులో నటిస్తున్నాడని ఇన్సైడ్ టాక్ వినిపిస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. హోంబలే ఫిలిమ్స్ బ్యానర్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సలార్ పార్ట్-1ను 2023 సెప్టెంబర్ 28న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్గా విడుదల చేయనున్నారు. విజయ్ కిరగందూర్ సలార్ ను తెరకెక్కిస్తున్నారు. సలార్ పార్టు 1 విడుదల తర్వాత సలార్ పార్ట్-2 ఎప్పుడు రాబోతుందనే దానిపై క్లారిటీ రానుంది.

జాతీయ ఉత్తమ నటుడు అల్లు అర్జున్..

69వ జాతీయ చలన చిత్ర అవార్డుల విజేతలు వీళ్లే

ఢిల్లీ: భారతీయ చలనచిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే జాతీయ చలనచిత్ర అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2021 సంవత్సరానికి గానూ 'పుష్ప: ది రైజ్'లో నటనకు గానూ జాతీయ ఉత్తమ నటుడి అవార్డును అల్లు అర్జున్ సొంతం చేసుకున్నారు. ఇక ఉత్తమ నటి అవార్డును ఈసారి ఇద్దరు పంచుకున్నారు. అలియా భట్ (గంగూభాయి కాఠియావాడి), కృతిసనన్(మిమి)లకు దక్కాయి. 31 విభాగాల్లో ఫీచర్ ఫిల్మ్స్, 24 విభాగాల్లో నాన్ ఫీచర్ ఫిల్మ్స్, 3 విభాగాల్లో రచనా విభాగానికి అవార్డులు ప్రకటించారు. 2021 సంవత్సరానికి 281 ఫీచర్ ఫిల్మ్స్ వివిధ విభాగాల్లో ఈసారి జాతీయ అవార్డుల కోసం స్క్రూటినీకి వచ్చినట్లు జ్యూరీ కమిటీ ప్రకటించింది. ఉత్తమ చిత్ర విమర్శకుడు కేటగిరిలో పురుషోత్తమ చార్యులు (తెలుగు)కు అవార్డు దక్కింది. 2021 సంవత్సరానికి గానూ ఉత్తమ తెలుగు చిత్రంగా 'ఉప్పెన' ఎంపికైంది. ఇక ఉత్తమ హిందీ చిత్రంగా సర్దార్ ఉద్దమ్, ఉత్తమ గుజరాతీ చిత్రం 'ఛల్లో షో' (భారత్ నుంచి అధికారికంగా ఆస్కార్కు వెళ్లింది), ఉత్తమ కన్నడ చిత్రంగా '777 చార్లీ', ఉత్తమ మలయాళీ చిత్రంగా 'హోమ్' ఎంపికయ్యాయి. హిందీ నుంచి 'గంగూబాయి కాఠియావాడి', తెలుగు నుంచి 'పుష్ప', 'ఆర్ఆర్ ఆర్' అత్యధిక కేటగిరిల్లో అవార్డులను సొంతం చేసుకున్నాయి. ఉత్తమ నటుడు సహా, ఉత్తమ డ్యాన్స్ కొరియోగ్రఫీ (ప్రేమ్ రక్షిత్), ఉత్తమ యాక్షన్ కొరియోగ్రఫీ (కింగ్ సాలమన్- ఆర్ఆర్ఆర్), ఉత్తమ గేయ రచయిత (చంద్రబోస్ -కొండపొలం), ఉత్తమ నేపథ్య గాయకుడు (కాల భైరవ- కొమురం భీముడో), ఉత్తమ సంగీత దర్శకుడు (దేవిశ్రీ ప్రసాద్- పాటలు), ఉత్తమ సంగీత దర్శకుడు (ఎం.ఎం.కీరవాణి- నేపథ్యం) అవార్డులు దక్కించుకున్నారు.

జాతీయ అవార్డుల విజేతలు వీరే

ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప: ది రైజ్)
ఉత్తమ నటి: అలియా భట్ (గంగూబాయి కాఠియావాడి), కృతిసనన్ (మీమీ)
ఉత్తమ చిత్రం: రాకెట్రీ: ది నంబీ ఎఫెక్ట్ (హిందీ)
ఉత్తమ దర్శకుడు: నిఖిల్ మహాజన్ (గోదావరి -మరాఠీ)
ఉత్తమ సహాయ నటి:పల్లవి జోషి (ది కశ్మీర్ ఫైల్స్-హిందీ)
ఉత్తమ సహాయ నటుడు: పంకజ్ త్రిపాఠి (మిమి-హిందీ)
ఉత్తమ యాక్షన్ డైరక్షన్: కింగ్ సాలమన్ (ఆర్ఆర్ఆర్)
ఉత్తమ కొరియోగ్రఫీ: ప్రేమ్రక్షిత్ (ఆర్ఆర్ఆర్)
ఉత్తమ గీత రచన: చంద్రబోస్ (కొండపొలం)
ఉత్తమ స్క్రీన్ప్లే: నాయట్టు (మలయాళం)
ఉత్తమ సంభాషణలు, అడాప్టెడ్: సంజయ్లీలా భన్సాలీ (గంగూబాయి కాఠియావాడి- హిందీ)
ఉత్తమ సినిమాటోగ్రఫీ: సర్దార్ ఉద్దమ్ (అవిక్ ముఖోపాధ్యాయ)
ఉత్తమ నేపథ్య గాయని: శ్రేయఘోషల్ (ఇరివిన్ నిజాల్ - మాయావా ఛాయావా)
ఉత్తమ నేపథ్య గాయకుడు: కాల భైరవ (ఆర్ఆర్ఆర్- కొమురం భీముడో)
ఉత్తమ బాల నటుడు: భావిన్ రబారి (ఛల్లో షో-గుజరాతీ)
ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రం :ఆర్ఆర్ఆర్ (రాజమౌళి)
ఉత్తమ సంగీతం(పాటలు): దేవిశ్రీ ప్రసాద్ (పుష్ప)
ఉత్తమ సంగీతం(నేపథ్య): కీరవాణి (ఆర్ఆర్ఆర్)
ఉత్తమ మేకప్: ప్రీతిశీల్ సింగ్ డిసౌజా (గంగూబాయి కాఠియావాడి)
ఉత్తమ కాస్ట్యూమ్స్: వీర్ కపూర్ (సర్దార్ ఉద్దమ్)
ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్: సర్దార్ ఉద్దమ్ (దిమిత్రి మలిచ్, మన్సి ధ్రువ్ మెహతా)
ఉత్తమ ఎడిటింగ్: సంజయ్ లీలా భన్సాలీ (గంగూబాయి కాఠియావాడి)
ఉత్తమస్పెషల్ ఎఫెక్ట్స్: శ్రీనివాస మోహన్ (ఆర్ఆర్ఆర్)
ఉత్తమ ఆడియోగ్రఫీ (సౌండ్ డిజైనింగ్): అనీష్ బసు (చైవిట్టు-మలమాళం)
ఉత్తమ ఆడియోగ్రఫీ (రీరికార్డింగ్): సినోయ్ జోసెఫ్ (ఝిల్లి డిస్కర్స్- బెంగాలీ)
అత్యంత ప్రజాదరణ పొందిన చిత్రం: ఆర్ఆర్ఆర్

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.